


PRGI: APTEL/25/A2478

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 03 సంచిక : 02 మంగళవారం సెప్టెంబరు 29, 2026 పేజీలు : 4 వెల : 2/-



PRGI: APTEL/25/A2478
క్రైం కౌంటర్
webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

రిపోర్టర్లు కావలెను!

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇచ్ఛార్జీలు
- నియోజక వర్గ ఇచ్ఛార్జీలు కావలెను.

సమాజ సేవే మా లక్ష్యం.. రండి! మా తోడుగా నిలవండి!!

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు 98497 07349


# స్థానికంలో 'కన్నా' మార్క్ ప్రతిపక్షాలకు 'డీఎన్ఆర్' చెక్




## అభ్యర్థుల ఎంపికపై కసరత్తు

- క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం
- ప్రతి వార్డు, ప్రతి పంచాయతీలో కన్నా, డీఎన్ఆర్ సుడిగాలి పర్యటనలు
- అభివృద్ధి అజెండాతో ముందుకు ఎమ్మెల్యే కన్నా
- సమన్వయ వ్యూహంతో పార్టీ శ్రేణులను కదిలిస్తున్న డీఎన్ఆర్

సత్తెనపల్లి.. ఇప్పుడు రాజకీయంగా మరోసారి హాట్‌టాపిక్‌గా మారుతోంది.. స్థానిక సంస్థల ఎన్నికల కదనానికి తెరలేవకముందే ప్రధాన రాజకీయ పక్షాలు తమ వ్యూహాలకు పదును పెడుతున్నాయి.. గ్రామం నుంచి పట్టణం వరకు పార్టీ బలాబలాలను అంచనా వేసుకుంటూ.. స్థానిక నాయకత్వాన్ని సమీకరిస్తూ.. ప్రత్యర్థుల వ్యూహాలను ఎదుర్కొనేందుకు కసరత్తు ప్రారంభించాయి.. స్థానిక సంస్థల ఎన్నికల సమరశంఖం పూరించేందుకు సత్తెనపల్లి నియోజకవర్గం సర్వసిద్ధమైంది.. రాజకీయ చైతన్యానికి మారుపేరైన ఈ గడ్డపై అధికార టీడీపీ - జనసేన - బీజేపీ కూటమి తన పట్టును మరింత బిగించేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది.. ఒకవైపు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో పరుగులు తీస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అనుభవం, మరోవైపు ప్రతిపక్షాల ఆరోపణలను తిప్పికొడుతూ క్షేత్రస్థాయిలో కేడర్‌ను నడిపిస్తున్న సీనియర్ నేత, నరసరావుపేట పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు దరువూరి నాగేశ్వరరావు దూకుడు.. ప్రస్తుతం సత్తెనపల్లి రాజకీయాన్ని వేడెక్కిస్తున్నాయి..

- క్రైం కౌంటర్, అసోసియేట్ ఎడిటర్

### ఎన్నికలంటే కేవలం ఓట్ల లెక్కకాదు

స్థానిక సంస్థల ఎన్నికలు అసెంబ్లీ ఎన్నికల కంటే భిన్నం. ఇక్కడ అభ్యర్థి వ్యక్తిగత పరిచయం నుంచి గ్రామంలోని చిన్న సమస్య వరకు ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. అందుకే గ్రామస్థాయి నాయకత్వం, వార్డు స్థాయి సమీకరణాలు, స్థానిక సమస్యలపై అవగాహన, కార్యకర్తలతో అనుసంధానం, అన్నీ కీలకం. సత్తెనపల్లిలో కూడా ఇదే సమీకరణం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చకు వస్తోంది.

### ఎమ్మెల్యే కన్నా మార్క్ మార్గదర్శనం

"స్థానిక పోరు ఏదైనా.. గెలుపు మనదే" అంటూ కూటమి శ్రేణులకు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఐదు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ అనుభవం, నియోజకవర్గంపై పూర్తి పట్టున్న కన్నా.. ప్రతి పంచాయతీ, ప్రతి వార్డు స్థాయిలో కూటమి బలాన్ని సమీకరిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన మౌలిక వసతుల కల్పన, రహదారుల నిర్మాణం, తాగునీటి ప్రాజెక్టులకు సత్తెనపల్లిలో వేగంగా మోక్షం కలిగిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న హామీలను ప్రతి ఇంటికీ చేరవేస్తూ ప్రజల్లో కొండంత నమ్మకాన్ని నింపారు. ప్రత్యర్థుల ఎత్తులకు పైఎత్తులు వేస్తూ, అసమ్మతికి తావులేకుండా క్షేత్రస్థాయిలో స్పష్టమైన వ్యూహంతో సమరానికి సై అన్నారు.

### ఆరోపణలకు అభివృద్ధి సమాధానం

వైసీపీ నాయకులు చేస్తున్న విమర్శలు, ఆరోపణలకు మాటలతో కాకుండా చేతలతోనే సత్తెనపల్లి సమాధానం చెబుతోంది. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ సమస్యల పరిష్కారం, పట్టణ అందాలీకరణ, గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాల మెరుగుదల వంటి పనులతో నియోజకవర్గం

మిగతా 2లో.

---

### మనుషులకు ప్రాణాంతకం.. కీలక గడ్డిమందుపై కేంద్రం నిషేధం



02

### గుసగుస..!




## ప్రతిభకు ప్రోత్సాహం..

### అంధుల క్రికెట్‌కు మంత్రి నారా లోకేశ్ భరోసా

- మంత్రి లోకేశ్‌తో సమావేశమైన భారత అంధుల క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ అజయ్ రెడ్డి
- ఏపీలో అంధుల క్రికెట్‌ను బలోపేతం చేయడంపై కీలక చర్చ
- క్రీడాకారులకు పూర్తి మద్దతు ఇస్తామని లోకేశ్ భరోసా
- అంధ క్రికెటర్ల కోసం ప్రత్యేక మైదానాలు ఏర్పాటు చేస్తామని హామీ
- వారి ప్రతిభ, సంకల్పానికి అండగా నిలుస్తామన్న మంత్రి



ఆంధ్రప్రదేశ్‌లో అంధుల క్రికెట్‌కు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో అండగా నిలుస్తుందని, క్రీడాకారులకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తుందని రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ భరోసా ఇచ్చారు. భారత అంధుల క్రికెట్ జట్టుకు మూడు ప్రపంచకప్‌లు అందించిన మాజీ కెప్టెన్, అర్జున అవార్డు గ్రహీత అజయ్ కుమార్ రెడ్డి సోమవారం

మిగతా 2లో.

## చిత్తూరు జిల్లాలో మరోసారి ఏనుగుల సంచారం.. అధికారులను అప్రమత్తం చేసిన పవన్ కల్యాణ్

- చిత్తూరులో సంచరిస్తున్న ఏనుగులను అడవిలోకి మళ్లించాలని పవన్ కల్యాణ్ ఆదేశం
- ఆపరేషన్ కోసం ముసలమడుగు నుంచి కుంకీ ఏనుగులను తీసుకురావాలని సూచన
- పంట నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం అందించాలని స్పష్టం
- మానవ-ఏనుగు ఘర్షణలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం



చిత్తూరు జిల్లాలోని పలు గ్రామాల్లో సంచరిస్తూ ప్రజలను, రైతులను భయాందోళనలకు గురిచేస్తున్న ఏనుగుల గుంపును వెంటనే అడవిలోకి సురక్షితంగా మళ్లించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖల మంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. ఇందుకోసం ముసలమడుగు శిబిరం నుంచి కుంకీ ఏనుగులను రంగంలోకి దించాలని స్పష్టమైన సూచనలు జారీ చేశారు. సోమవారం పడిపుట్లబైలు సమీపంలో ఏనుగుల సంచారంపై అటవీ శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.

గత 15 రోజులుగా 11 ఏనుగులతో కూడిన గుంపు, దాని నుంచి విడిపోయిన మరో రెండు ఏనుగులు పడిపుట్లబైలు పంచాయతీ పరిధిలోని పుండ్లవల్లపల్లి, నడింపల్లి, కొండకిందపల్లి గ్రామాల్లో సంచరిస్తున్నాయని అధికారులు ఉప ముఖ్యమంత్రికి వివరించారు. ఈ ఏనుగులు వ్యవసాయ పంటలకు తీవ్ర నష్టం కలిగిస్తుండటంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, ఒక ఏనుగుల గుంపు రహదారి దాటి మంగళంపేట బీట్‌లోకి ప్రవేశించగా, మరో రెండు ఏనుగులు చిత్తూరు వైపు కదులుతున్నాయని అధికారులు పేర్కొన్నారు. ఈ ఏనుగుల సంచారం వల్ల పొలాల,

మిగతా 2లో.


గుంటూరు, ప్రకాశం, విజయవాడ, కాకినాడ, అనంతపూర్, కడప ఎడిషన్లతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న క్రైం కౌంటర్ దినపత్రికలో వ్యాపార ప్రకటనలకు సంప్రదించండి. 9849707349

## స్థానికంలో 'కన్నా' మార్క్.. ప్రతిపక్షాలకు 'డిఎన్ఆర్' చెక్..

**మొదటిపేజి తరువాయి**

కొత్త రూపు సంతరించుకుంటోంది. ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని ప్రజలు ఏమాత్రం నమ్మే పరిస్థితి లేదని, తాము చేసిన అభివృద్ధి పనులే రాబోయే ఎన్నికల్లో ఓట్లుగా మారబోతున్నాయని స్థానిక ప్రజలు భావిస్తున్నారు.

### వైసీపీ వ్యూహాలకు 'డిఎన్ఆర్' చెక్..!

స్థానిక సమరంలో ప్రతిపక్షాల ఎత్తుగడలను అడుగడుగునా అడ్డుకుంటూ కూటమికి బలమైన రక్షణ కవచంగా నిలుస్తున్నారు దరువూరి నాగేశ్వరరావు. వైసిపి చేసే పడికట్టు ఆరోపణలను ఎప్పటికప్పుడు వాస్తవాలతో తిప్పికొడుతూ, సోషల్ మీడియా నుండి క్షేత్రస్థాయి వరకు సమర్థవంతమైన ప్రతివ్యూహాలను అమలు చేస్తున్నారు. ?"సత్తెనపల్లి గడ్డపై ప్రతిపక్షాల ఆటలు సాగవు. గత పాలనలో జరిగిన నిర్లక్ష్యాన్ని, ప్రస్తుత కూటమి ప్రభుత్వ పాలనలో జరుగుతున్న సంక్షేమ - అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు స్పష్టంగా గమనిస్తున్నారు. స్థానిక పోరులో కూటమి జెండా ఎగరడం ఖాయమని డి.ఎన్.ఆర్ వ్యాఖ్యానిస్తున్నారు.

## మనుషులకు ప్రాణాంతకం.. కీలక గడ్డిమందుపై కేంద్రం నిషేధం




ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన కలుపు సంహారకాల్లో (హెర్బిసైడ్) ఒకటైన పారాక్వాట్ డైక్లోరైడ్‌పై కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించింది. మానవులు, మూగజీవాల ఆరోగ్యానికి ఇది తీవ్ర ముప్పుగా పరిణమిస్తోందని నిపుణుల కమిటీ నిర్ధారించడంతో ఈ కీలక నిర్ణయం వెలువడింది. ఈ మేరకు జారీ చేసిన నోటిఫికేషన్ తక్షణమే అమల్లోకి వస్తుందని కేంద్రం స్పష్టం చేసింది. ఈ నిర్ణయంతో పారాక్వాట్‌ను నియంత్రించిన సుమారు 70 దేశాల జాబితాలో భారత్ కూడా చేరినట్లయింది. ఇన్సెక్టిసైడ్స్ యాక్ట్, 1968 నిబంధనల ప్రకారం, నిపుణుల కమిటీ, రిజిస్ట్రేషన్ కమిటీల సిఫార్సుల మేరకు ఈ ఉత్తర్వులు జారీ అయ్యాయి. తాజా ఆదేశాల ప్రకారం పారాక్వాట్ డైక్లోరైడ్‌కు సంబంధించిన కొత్త రిజిస్ట్రేషన్లను తక్షణమే నిలిపివేశారు. ప్రస్తుతం అమల్లో ఉన్న రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లను కూడా రద్దు చేస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. సదరు సర్టిఫికెట్లను వెంటనే ప్రభుత్వానికి అప్పగించాలని, ఉల్లంఘిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఈ నిషేధాజ్ఞలను పక్కాగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలకు దిశానిర్దేశం చేసింది.

**ఎందుకీ నిషేధం?**

పారాక్వాట్ డైక్లోరైడ్ అత్యంత విషపూరితమైన రసాయనం. దీనిని స్వల్ప మోతాదులో తీసుకున్నా ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉంది. దీనికి నిర్దిష్టమైన విరుగుడు లేకపోవడం వైద్య రంగంలో పెను ఆందోళన కలిగించే అంశం. ఈ రసాయనం ప్రధానంగా ఊపిరితిత్తులు, మూత్రపిండాలపై తీవ్ర ప్రభావం చూపి, 'పల్మనరీ ఫైబ్రోసిస్' వంటి ప్రాణాంతక వ్యాధులకు దారితీస్తుంది. ఈ కలుపు సంహారకంపై నిషేధం విధించాలని శాస్త్రవేత్తలు, వైద్య నిపుణులు, పర్యావరణవేత్తలు దీర్ఘకాలంగా డిమాండ్ చేస్తున్నారు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో గణాంకాల ప్రకారం, దేశంలో 2024లో పురుగుల మందుల కారణంగా సుమారు 34,000 మంది మరణించారు (వీటిలో ఆత్మహత్యలు, ప్రమాదవశాత్తు జరిగిన మరణాలు ఉన్నాయి). ఈ తీవ్రతను పరిగణనలోకి తీసుకున్న కేంద్ర ప్రభుత్వం, ప్రజారోగ్య ప్రయోజనాల దృష్ట్యా ఈ కీలక నిర్ణయం తీసుకుంది.

## ప్రతిభకు ప్రోత్సాహం..

### అంధుల క్రికెట్‌కు మంత్రి నారా లోకేశ్ భరోసా

**మొదటిపేజి తరువాయి**

మంత్రి లోకేశ్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో అంధుల క్రికెట్ ఎదుర్కొంటున్న సవాళ్లు, క్రీడాభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై వారు సుదీర్ఘంగా చర్చించారు. ఈ భేటీ అనంతరం మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియా ద్వారా స్పందించారు. అజయ్ కుమార్ రెడ్డిని కలవడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. "ఆంధ్రప్రదేశ్‌లో అంధుల క్రికెట్‌ను మరింత బలోపేతం చేయడం, రాష్ట్ర, దేశ స్థాయిల్లో ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులకు మద్దతుగా నిలవడం, ప్రత్యేకించి దృష్టి లోపం ఉన్న క్రికెటర్ల కోసం ప్రత్యేక క్రీడా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం వంటి కీలక అంశాలపై చర్చించాం" అని లోకేశ్ తెలిపారు. అంధ క్రీడాకారుల ప్రతిభ, అకుంఠిత దీక్ష, వారు సాధించిన విజయాలు ఎంతో స్ఫూర్తిదాయకమని మంత్రి కొనియాడారు. "వారి ప్రతిభకు తగిన ప్రోత్సాహం, అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ప్రభుత్వం వారికి అన్ని విధాలా అండగా నిలుస్తుంది" అని ఆయన తన పోస్టులో స్పష్టం చేశారు. అజయ్ రెడ్డి వంటి క్రీడాకారులతో నేరుగా చర్చించి, ప్రభుత్వపరంగా పూర్తి మద్దతు ప్రకటించడం పట్ల రాష్ట్రంలోని అంధ క్రీడా వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది.

### చిత్తూరు జిల్లాలో మరోసారి ఏనుగుల సంచారం.. అధికారులను అప్రమత్తం చేసిన పవన్ కల్యాణ్

**మొదటిపేజి తరువాయి**

పులిచెర్ల, చంద్రగిరి మండలాల ప్రజలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ స్పందిస్తూ, ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, మానవ-ఏనుగు ఘర్షణలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. "ఏనుగుల కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. అటవీ, పోలీసు, రెవెన్యూ, విద్యుత్ శాఖలు, హనుమాన్ బృందాలు సమన్వయంతో పనిచేయాలి. క్షేత్రస్థాయి బృందాలు నిరంతరం నిఘా ఉంచి, ప్రమాదం పొంచి ఉన్న గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలి" అని ఆయన స్పష్టం చేశారు. ఏనుగుల వల్ల పంట నష్టపోయిన రైతులకు తక్షణం పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి హాని కలగకుండా చూసుకుంటూనే, ఏనుగులను సురక్షితంగా తిరిగి అటవీ ప్రాంతంలోకి మళ్లించే ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. వన్యప్రాణుల సంరక్షణతో పాటు ప్రజల భద్రత, పంటల పరిరక్షణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఉద్ఘాటించారు.

## భారీ వర్షాలకు ఏపీలో 44 వేల హెక్టార్లలో పంట నష్టం

- బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండంతో ఏపీలో పంటలకు తీవ్ర నష్టం
- 44,029 హెక్టార్లలో వ్యవసాయ, 1,734 హెక్టార్లలో ఉద్యాన పంటలు దెబ్బతిన్నట్టు అంచనా
- రాష్ట్రవ్యాప్తంగా 2,405 కిలోమీటర్ల రోడ్లు ధ్వంసం
- రోడ్ల పునరుద్ధరణకు సుమారు రూ.1,498 కోట్లు అవసరమని ప్రభుత్వం వెల్లడి
- పంట నష్టాన్ని పక్కాగా అంచనా వేయాలని అధికారులకు మంత్రుల ఆదేశాలు



బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం కారణంగా కురిసిన భారీ వర్షాలు ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. రాష్ట్రవ్యాప్తంగా వేల హెక్టార్లలో వ్యవసాయ, ఉద్యాన పంటలు దెబ్బతినగా, వేల కిలోమీటర్ల మేర రహదారులు ధ్వంసమయ్యాయి. ప్రాథమిక అంచనాల ప్రకారం రాష్ట్రంలో పంటలు, మౌలిక సదుపాయాలకు కలిపి రూ.1,500 కోట్లకు పైగా నష్టం వాటిల్లినట్టు తెలుస్తోంది. నష్టాన్ని అంచనా వేసి, సహాయక చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వం రంగంలోకి దిగింది.

**పంట నష్టంపై పక్కాగా లెక్కలు తీయాలి: మంత్రి అచ్చెన్నాయుడు**

భారీ వర్షాల వల్ల జరిగిన పంట నష్టంపై వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులతో సమీక్ష నిర్వహించారు. వ్యవసాయ, ఉద్యాన శాఖల ప్రాథమిక నివేదికల ప్రకారం రాష్ట్రంలో మొత్తం 44,029 హెక్టార్లలో వ్యవసాయ పంటలు, 1,734 హెక్టార్లలో ఉద్యాన పంటలు దెబ్బతిన్నట్టు అధికారులు తెలిపారు. వ్యవసాయ శాఖ ప్రాథమిక అంచనాల ప్రకారం, 190 మండలాల్లోని 1,229 గ్రామాల్లో సుమారు 71,796 మంది రైతులు పంట నష్టాన్ని ఎదుర్కొన్నారు. ఇప్పటివరకు 19 మండలాల్లో 45 గ్రామాలకు చెందిన 726 మంది రైతుల నష్టాన్ని అంచనా వేశారు. ఇక ఉద్యాన శాఖ అంచనాల ప్రకారం, 14 జిల్లాల్లోని 89 మండలాల్లో 5,777 మంది రైతులకు చెందిన 1,734 హెక్టార్ల పంటకు నష్టం వాటిల్లింది. ఇందులో 445 హెక్టార్ల మేర నష్టాన్ని అంచనా వేయగా, మిగిలిన ప్రాంతంలో లెక్కింపు కొనసాగుతోందని అధికారులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో నష్టపోయిన ప్రతి రైతు వివరాలను పక్కాగా నమోదు చేయాలని ఆదేశించారు. నష్ట అంచనాల్లో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా, సమగ్రంగా వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని స్పష్టం చేశారు.

**రోడ్ల పునరుద్ధరణకు రూ.1498 కోట్లు: మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి**

మరోవైపు, వర్షాల వల్ల రాష్ట్రవ్యాప్తంగా రోడ్లు, భవనాల శాఖకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఆ శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. ప్రాథమిక అంచనాల ప్రకారం రాష్ట్రంలో 2,405 కిలోమీటర్ల రోడ్లు దెబ్బతిన్నాయని, వీటి పునరుద్ధరణకు సుమారు రూ.1,498.30 కోట్లు అవసరమవుతాయని వెల్లడించారు. అత్యధికంగా శ్రీకాకుళం జిల్లాలో 412 కిలోమీటర్ల రోడ్లు ధ్వంసమయ్యాయని పేర్కొన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా 36 చోట్ల రోడ్లు కొట్టుకుపోగా, 9 చోట్ల గండ్లు పడ్డాయని తెలిపారు. ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ఈ ప్రాంతాల్లో వెంటనే తాత్కాలిక మరమ్మతులు పూర్తి చేశామన్నారు. దెబ్బతిన్న రోడ్ల తాత్కాలిక పునరుద్ధరణకు రూ.162.09 కోట్లు, శాశ్వత మరమ్మతులకు రూ.1,336.83 కోట్లు అవసరమని అధికారులు అంచనా వేశారని మంత్రి వివరించారు. త్వరలోనే దెబ్బతిన్న రోడ్లను పునరుద్ధరించి, రవాణా వ్యవస్థను సాధారణ స్థితికి తీసుకొస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## బీసీల ఆత్మగౌరవానికి చంద్రన్నే కవచం!

- బీసీలను ఓటు బ్యాంకుగా చూసింది వైసీపీ.. రాజకీయ శక్తిగా నిలబెట్టింది టీడీపీ!
- ఎన్టీఆర్ బాటలో చంద్రబాబు.. బీసీల సాధికారతకు అప్రతిహతంగా అడుగులు
- చట్టం తన పని చేస్తే కక్ష సాధింపంటారా?
- వైసీపీ ఆరోపణలపై అచ్చెన్న ఫైర్




**అమరావతి : బీసీల ఆత్మగౌరవం, హక్కులు, రాజకీయ ప్రాతినిధ్యం విషయంలో తెలుగుదేశం పార్టీది మాటల చరిత్ర కాదని.. చేతల్లో చూపించిన చరిత్ర అని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. బీసీలను రాజకీయంగా ఎదిగేలా చేసిన ఎన్టీఆర్ వారసత్వాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరింత బలోపేతం చేస్తున్నారని తెలిపారు. బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా చూసే రాజకీయాలకు టీడీపీ ఎప్పుడో చరమగీతం పాడిందని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. బీసీలకు రాజకీయ పదవులు, రిజర్వేషన్లు, విద్య, వైద్యం, స్వయం ఉపాధి, సంక్షేమం, ఆర్థిక అవకాశాలు కల్పించడంలో టీడీపీ ప్రభుత్వాల పాత్ర కీలకమన్నారు.**

**బీసీల కోసం పోరాడింది టీడీపీనే!**

ఎన్టీఆర్ హయాంలో బీసీలకు రాజకీయంగా తలుపులు తెరిస్తే.. చంద్రబాబు పాలనలో ఆ అవకాశాలను మరింత విస్తరించారని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. బీసీలు సమాజంలో అగ్రస్థానంలో నిలవాలన్నదే టీడీపీ లక్ష్యమన్నారు. బీసీలకు అవకాశాలు కల్పించడం ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నామని తెలిపారు.

**కక్ష సాధింపు కాదు.. చట్టం తన పని!**

బీసీలపై కక్ష సాధింపు జరుగుతోందంటూ వైసీపీ చేస్తున్న ప్రచారంపై అచ్చెన్నాయుడు తీవ్రంగా మండిపడ్డారు. అవినీతి, అక్రమాలపై దర్యాప్తు సంస్థలు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటే దానిని బీసీలపై కక్షగా చిత్రీకరించడం రాజకీయ దివాళాకోరుతనమేనని వ్యాఖ్యానించారు. తప్పు చేసిన వ్యక్తికి చట్టం వర్తిస్తుందని.. కులాన్ని అడ్డుపెట్టుకుని చట్టం నుంచి తప్పించుకునే ప్రయత్నాలను ప్రజలు అంగీకరించరని స్పష్టం చేశారు.

**'టీడీపీ అంటే బీసీలు.. బీసీలు అంటే టీడీపీ!'**

తెలుగుదేశం పార్టీకి బీసీలతో ఉన్న బంధం ఎన్నికల కోసం ఏర్పడినది కాదని అచ్చెన్నాయుడు అన్నారు. దశాబ్దాలుగా బీసీల ఆత్మగౌరవం కోసం టీడీపీ నిలబడిందని పేర్కొన్నారు. "బలహీన వర్గాలు అంటే తెలుగుదేశం.. తెలుగుదేశం అంటే బలహీన వర్గాలు" అనే అనుబంధం ప్రజల హృదయాల్లో బలంగా ఉందన్నారు.

**బీసీల హక్కులపై ఒక్క అడుగు వెనక్కి కాదు!**

బీసీల హక్కులు, ఆత్మగౌరవం, రాజకీయ ప్రాతినిధ్యంపై ఎలాంటి దాడి జరిగినా తెలుగుదేశం పార్టీ చూస్తూ ఊరుకోదని అచ్చెన్నాయుడు హెచ్చరించారు. అవసరమైతే న్యాయపోరాటం.. రాజకీయ పోరాటం.. ప్రజా పోరాటం మూడు మార్గాల్లోనూ చివరి వరకు పోరాడతామని స్పష్టం చేశారు. బీసీలకు అండగా చంద్రబాబు.. చంద్రబాబుకు అండగా బీసీలు.. ఇదే తెలుగుదేశం బలం!

## తిరుమల వెంకన్నకు నిన్న భారీగా హుండీ ఆదాయం

- ఆదివారం నాడు శ్రీవారి హుండీకి రూ. 5.07 కోట్ల భారీ ఆదాయం
- నిన్న స్వామివారిని దర్శించుకున్న 83 వేల మందికి పైగా భక్తులు
- నేడు వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లు నిండి శిలాతోరణం వరకు క్యూలైన్లు
- సర్వదర్శనానికి 18 గంటల సమయం పడుతుందని అంచనా



కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వరస్వామి వారి హుండీకి భక్తులు భారీగా కానుకలు సమర్పించారు. తిరుమలలో నిన్న (ఆదివారం) ఒక్కరోజే శ్రీవారి హుండీ ఆదాయం రూ. 5.07 కోట్లుగా నమోదైనట్లు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) వెల్లడించింది. వారాంతపు సెలవు కావడంతో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో ఈ స్థాయిలో ఆదాయం సమకూరింది. టీటీడీ విడుదల చేసిన గణాంకాల ప్రకారం, సెప్టెంబర్ 27వ తేదీన మొత్తం 83,578 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. 31,137 మంది భక్తులు మొక్కులు చెల్లించుకుని తలనీలాలు సమర్పించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేసింది. ఈ సందర్భంగా రికార్డు స్థాయిలో 4.39 లక్షల లడ్డూలను విక్రయించినట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా, దాదాపు 2.88 లక్షల మంది భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. తిరుమలలోని అశ్విని ఆసుపత్రిలో 3,631 మందికి వైద్య సేవలు అందించినట్లు టీటీడీ పేర్కొంది. భక్తుల రద్దీ సోమవారం ఉదయం కూడా కొనసాగుతోంది. ప్రస్తుతం వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు నిండిపోయి, క్యూలైన్లు వెలుపల శిలాతోరణం వరకు విస్తరించాయి. సర్వదర్శనం టోకెన్లు లేని భక్తులకు శ్రీవారి దర్శనానికి సుమారు 18 గంటల సమయం పడుతుందని టీటీడీ అధికారులు అంచనా వేస్తున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, తిరుమలకు యాత్ర ప్రణాళిక చేసుకునేవారు ఈ విషయాన్ని గమనించాలని అధికారులు సూచిస్తున్నారు.

## హైదరాబాద్‌లో మళ్లీ చెడ్డీ గ్యాంగ్ కలకలం..

- హైదరాబాద్ మణికొండలో చెడ్డీ గ్యాంగ్ ప్రత్యక్షం
- అపార్ట్‌మెంట్‌లో చోరీకి పాల్పడి మహిళపై దాడి
- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ముఠా సభ్యుల వీడియోలు
- కేసు దర్యాప్తునకు మూడు ప్రత్యేక పోలీస్ బృందాల ఏర్పాటు
- సెక్యూరిటీ గార్డుల పాత్రపై ఆరా తీస్తున్న పోలీసులు

హైదరాబాద్ నగరంలో మరోసారి చెడ్డీ గ్యాంగ్ కలకలం రేపింది. మణికొండలోని ఒక అపార్ట్‌మెంట్‌లోకి చొరబడిన ఈ ముఠా సభ్యులు చోరీకి పాల్పడ్డారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వివరాల్లోకి వెళితే, నిన్న తెల్లవారుజామున మణికొండలోని ఓ అపార్ట్‌మెంట్‌లోకి చెడ్డీ గ్యాంగ్ సభ్యులు ప్రవేశించారు. నివాసంలోకి చొరబడి దొంగతనానికి పాల్పడుతుండగా, ఒక మహిళ వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించారు. దీంతో ఆగ్రహించిన దుండగులు ఆమెపై దాడి చేసి అక్కడి నుంచి పరారయ్యారు. ఆరుగురు సభ్యులు అపార్ట్‌మెంట్‌లోని ఒక బ్లాక్‌లో సంచరిస్తున్న దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో నిక్షిప్తమయ్యాయి. ఈ వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. ఈ ఘటనపై సమాచారం అందుకున్న నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితులను పట్టుకునేందుకు మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఈ అంతర్రాష్ట్ర దొంగల ముఠాకు, స్థానిక సెక్యూరిటీ గార్డులకు ఏమైనా సంబంధాలు ఉన్నాయా అనే కోణంలోనూ పోలీసులు విచారణ జరుపుతున్నారు. ఈ ఘటనతో చుట్టుపక్కల అపార్ట్‌మెంట్ల వాసులు భయాందోళన చెందుతున్నారు.

## ఏపీకి గుడ్ న్యూస్.. మచిలీపట్నం-కర్నూలు మధ్య కొత్త ఎక్స్ ప్రెస్ రైలు



- మచిలీపట్నం-కర్నూలు మధ్య కొత్త ఎక్స్‌ప్రెస్ రైలుకు కేంద్రం ఆమోదం
- విజయవాడ, గుడివాడ, నంద్యాల మీదుగా కొనసాగనున్న సర్వీసు
- వారానికి మూడు రోజులు రెండు దిశల్లోనూ రైలు రాకపోకలు
- కోస్తా, మధ్య ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల మధ్య మెరుగైన అనుసంధానం
- రాత్రిపూట మచిలీపట్నం నుంచి, పగటిపూట కర్నూలు నుంచి ప్రయాణం

ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తా, రాయలసీమ ప్రాంతాల మధ్య ప్రయాణించే వారికి భారతీయ రైల్వే శుభవార్త అందించింది. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని మచిలీపట్నం, కర్నూలు సిటీ మధ్య కొత్త ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసును ప్రారంభించేందుకు ఆమోదం తెలిపింది. ఈ రైలు విజయవాడ, గుడివాడ, నంద్యాల మీదుగా ప్రయాణిస్తూ కీలక ప్రాంతాలను కలుపుతుంది. సుమారు 499 కిలోమీటర్ల దూరం ప్రయాణించే ఈ సర్వీసు, వారానికి మూడు రోజుల చొప్పున రెండు దిశల్లోనూ అందుబాటులో ఉండనుంది.

**వివరాల్లోకి వెళితే..** ఈ రైలు మచిలీపట్నం నుంచి కర్నూలుకు సోమ, బుధ, శనివారాల్లో ఈ రైలు నడవనుంది. మచిలీపట్నంలో సాయంత్రం 4:55 గంటలకు బయలుదేరి, రాత్రంతా ప్రయాణించి మరుసటి రోజు ఉదయం 5:45 గంటలకు కర్నూలు సిటీకి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో, కర్నూలు సిటీ నుంచి మంగళ, గురు, ఆదివారాల్లో ఉదయం 9:30 గంటలకు బయలుదేరి అదే రోజు రాత్రి 9:35 గంటలకు మచిలీపట్నం చేరుకుంటుంది. ఈ సమయాలు రాత్రి ప్రయాణికులకు, అలాగే పగటిపూట ప్రయాణించాలనుకునే వారికి అనుకూలంగా ఉన్నాయి. ఈ రైలు సర్వీసుకు గుడివాడ, విజయవాడ, నరసరావుపేట, వినుకొండ, దొనకొండ, మార్కాపురం రోడ్, కంభం, గిద్దలూరు, దిగువమెట్ట, నంద్యాల, బేతంచెర్ల, డోన్ స్టేషన్లలో వాణిజ్యపరమైన హాల్టులను కేటాయించారు. ఈ కొత్త రైలుతో కోస్తా జిల్లాల నుంచి పల్నాడు, ప్రకాశం, నంద్యాల, కర్నూలు జిల్లాలకు ప్రత్యక్ష రవాణా సౌకర్యం మెరుగుపడుతుంది. విద్య, ఉద్యోగం, వ్యాపారం, వైద్య అవసరాల కోసం ఈ ప్రాంతాల మధ్య తరచూ ప్రయాణించే వేలాది మందికి ఇది ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. రైలు నంబర్, ఛార్జీల వివరాలను రైల్వే శాఖ త్వరలో అధికారికంగా ప్రకటించనుంది.

### విశాఖలో వైద్య విద్యార్థిని శ్రావణి ఆత్మహత్య

- విశాఖలో పీజీ వైద్య విద్యార్థిని ఆత్మహత్య
- ఆంధ్రా మెడికల్ కాలేజీ విద్యార్థిని శ్రావణిగా గుర్తింపు
- చినవాల్తేరులోని అద్దె ఇంట్లో ఉరేసుకొని బలవన్మరణం
- మృతురాలు హైదరాబాద్‌కు చెందిన యువతిగా నిర్ధారణ
- ఆత్మహత్యకు కారణాలపై కొనసాగుతున్న పోలీసుల దర్యాప్తు



విశాఖపట్నం నగరంలో విషాద ఘటన చోటుచేసుకుంది. ఉన్నత చదువుల కోసం నగరానికి వచ్చిన ఓ వైద్య విద్యార్థిని తన జీవితాన్ని అర్ధాంతరంగా ముగించింది. ఆంధ్రా మెడికల్ కాలేజీ (ఏఎంసీ)లో పీజీ మొదటి సంవత్సరం చదువుతున్న శ్రావణి (22) అనే యువతి సోమవారం ఆత్మహత్యకు పాల్పడింది. వివరాల్లోకి వెళితే, హైదరాబాద్‌కు చెందిన శ్రావణి విశాఖ ఏఎంసీలో పీజీలో చేరింది. నగరంలోని త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చినవాల్తేరులో ఓ ఇంట్లో అద్దెకు ఉంటోంది. సోమవారం ఉదయం ఆమె తన గదిలో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఎస్ఐ శకుంతల ఆధ్వర్యంలో పోలీసులు పరిసరాలను పరిశీలించి, కేసు నమోదు చేశారు. శ్రావణి ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదని, అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కింగ్ జార్జ్ ఆసుపత్రి (కేజీహెచ్) మార్చురీకి తరలించారు. ఉన్నత భవిష్యత్తు ఉన్న వైద్య విద్యార్థిని ఇలా ఆత్మహత్య చేసుకోవడం స్థానికంగా విషాదాన్ని నింపింది.

# డీఎస్పీ కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్





**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** పల్నాడు జిల్లా ఎస్పీ జగదీష్ అదహాళ్లీ ఆదేశాల మేరకు సత్తనపల్లి డిఎస్పి కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో సోమవారం పల్నాడు జిల్లా అమరావతి మండలంలోని నరుకుల్లపాడు గ్రామంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి కృష్ణ చైతన్య మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగిందన్నారు. సోమవారం
ఉదయం 6.00 గంటలకు గ్రామంలో కార్డెన్ సెర్చ్ పోలీసులు మొదలుపెట్టారు. గ్రామమంతా పులి సిబ్బంది విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో సరైన ధృవపత్రాలు లేని 14 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆపరేషన్ లో అమరావతి సీఐ వై. అచ్చయ్య, ఎస్సై జె. శ్రీనివాస రావు మరియు సబ్-డివిజన్ పరిధిలోని సీఐలు, ఎస్ఐలు తదితర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలపై నిరంతరం నిఘా ఉంచడంతో పాటు, ప్రజలు తమ వాహనాలకు సంబంధించిన చెల్లుబాటు అయ్యే ధృవపత్రాలను వెంట ఉంచుకొని పోలీస్ శాఖకు సహకరించాలని ఆయన తెలిపారు.

# పల్లె పండుగ సభ ప్రాంగణాన్ని పరిశీలించిన కొమ్మలపాటి





**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** రామాపురంలో పల్లె పండుగ--3.0 సభా ప్రాంగణ ఏర్పాట్ల పరిశీలన ఈ నెల 29న ఉదయగిరి నియోజకవర్గంలోని రామాపురంలో నిర్వహించనున్న పల్లె పండుగ--3.0 కార్యక్రమం సభా ప్రాంగణ ఏర్పాట్లను సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ సత్య నారాయణ రాజుతో కలిసి సభా ప్రాంగణాన్ని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు,మరియు పల్నాడు జిల్లా మాజీ అధ్యక్షులు, పెదకూరపాడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ సోమవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పశువుల ఆరోగ్య పరిరక్షణకు ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరి



**చీరాల, సెప్టెంబరు 28 (క్రైం కౌంటర్):** వర్షాకాలంలో పశువులకు వివిధ వైరస్ వ్యాధులు, ఇతర అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉన్నందున రైతులు, పశు పోషకులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని చీరాల పశువైద్యశాల పశువైద్యులు డాక్టర్ టి. జయ ప్రకాష్ సూచించారు. పశువుల ఆరోగ్య పరిరక్షణకు పరిశు భ్రత, నాణ్యమైన మేత, సకాలంలో వైద్యం ఎంతో అవసరమని తెలిపారు.

వర్షాకాలంలో పశువులు బురదలో ఎక్కువగా తిరగడం వల్ల వాటి కాళ్ల గిట్టల్లో బురద, వ్యర్థాలు పేరుకుపోయి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందన్నారు. పశు వులు పడుకునే ప్రదేశం పొడిగా, పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. పశువుల పాకల్లో నీరు నిల్వ ఉండకుండా, గాలి, వెలుతురు ప్రసరించే విధంగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.

గాలికుంటు వ్యాధి, రొమ్ము సంబంధిత వ్యాధులు, ఇతర అంటువ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పశువులకు నాణ్యమైన పచ్చి గడ్డి, ఎండు గడ్డి అందించాలని, తడిసిన, చెడిపోయిన లేదా బూజుపట్టిన గడ్డిని పెట్టకూడదని సూచించారు. నాణ్యమైన మేత కోసం అవసరమైన గడ్డి విత్తనాలను అందించడంతో పాటు రైతులకు తగిన సలహాలు, సూచనలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

పాలు పితికే సమయంలో పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని, చేతులు, పాలు పితికే పాత్రలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. పశువుల్లో అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా పశువైద్యులను సంప్రదించాలని డాక్టర్ టి. జయ ప్రకాష్ కోరారు.

వైద్యుల సూచనలు పాటిస్తూ పశువులను పరిశుభ్రమైన, పొడి వాతావరణంలో ఉంచేలా రైతులు ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. పశువులు ఆరోగ్యంగా ఉంటే పాల ఉత్పత్తి మెరుగుపడటంతో పాటు రైతులకు ఆర్థికంగా కూడా ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. పశువుల ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో వైద్యం, నాణ్యమైన మేత అందిస్తే అనవసరమైన నష్టాలను నివారించవచ్చని సూచించారు. పశువులకు సంబంధించి రైతులు, పశుపోషకులకు ఎలాంటి సందేహాలు ఉన్నా పశువైద్యులను సంప్రదించి తగిన సలహాలు, సూచనలు పొందవచ్చని డాక్టర్ టి. జై ప్రకాష్ తెలిపారు. పశువుల వ్యాధుల నివారణ, మేత, పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన అంశాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. పశువైద్యశాల పని దినాల్లో నిర్ణీత సమయాల్లో వైద్యులను సంప్రదించవచ్చని సూచించారు.

చీరాల పశువైద్యశాలలో సోమవారం నుంచి శనివారం వరకు నిర్ణీత సమయాల్లో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో అవసరాన్ని బట్టి వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రైతులు, పశుపోషకులు పశువైద్యుల సూచనలు పాటిస్తూ పశువుల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని డాక్టర్ టి. జయ ప్రకాష్ సూచించారు.

# లోకేష్ చేతుల మీదగా 327 మందికి పట్టాలు



**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు ఉమ్మడి గుంటూరు జిల్లా :** సార్వత్రిక ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి తీరుస్తున్నామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ బాబు సోమవారం అన్నారు. తాడేపల్లి మండలం కుంచనపల్లి శ్రీ శ్రీనివాస కన్వెన్షన్స్ లో మన ఇల్లు -- మన లోకేష్ కార్యక్రమంలో భాగంగా మంత్రి లోకేష్ చేతుల మీదుగా 372మందికి పిఎంఎవై శాశ్వత ఇండ్ల పట్టాలు మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ముటుకూరు-4 అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహార పక్షోత్సవం కార్యక్రమం





**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి. పులిమెల మాణిక్యం .** పల్నాడు జిల్లా,దుర్గి మండలం,ముటుకూరు సెక్టార్ చెందిన అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల శారీరక ఎదుగుదల,మానసిక పరివర్తన,విద్యాభివృద్ధికి అంగన్వాడీ కార్యకర్తలతో పాటు తల్లిదండ్రులు కూడా సమిష్టి బాధ్యత వహించాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ జి.నాగేంద్రం పిలుపునిచ్చారు. సోమవారం అంగన్వాడీ ఉత్సవాల సందర్భంగా ముటుకూరు-4 అంగన్వాడీ కేంద్రాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన విధంగా చిన్నారులకు సమతుల ఆహారం అందించేందుకు అంగన్వాడీ కార్యకర్తలు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని తెలిపారు. చిన్నారులు ఇంటికి వెళ్లిన తర్వాత వారికి అవసరమైన వసతులు,పౌష్టికాహారం తల్లిదండ్రులు కల్పించాలని సూచించారు. ఆరు సంవత్సరాల లోపు పిల్లలను క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపిస్తే ఒత్తిడిలేని విద్యతో పాటు పౌష్టికాహారం అందించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయవచ్చని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలను బాలింతలు,గర్భిణులు సద్వినియోగం చేసుకుని ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మనివ్వాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమాల్లో అంగన్వాడీ కార్యకర్తలు,చిన్నారుల తల్లులు పాల్గొన్నారు

# చేనేతల ఆదాయం పెంపుకు కృషి



**వేటపాలెం సెప్టెంబర్ 28 (క్రైం కౌంటర్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, జాతీయ గ్రామీణ జీవనోపాధుల మిషన్ ద్వారా పొదుపు సంఘాల్లోని చేనేత మహిళల ఆదాయాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తున్నామని మిషన్ ప్రతినిధులు నీలెందు ముఖర్జీ, సీనియర్ అడ్వైజర్ డాక్టర్ ఎన్.పి.ఆర్. నాథన్, జాతీయ పంచాయతీరాజ్ సంస్థ విజిటింగ్ ఆచార్యులు గౌతమ్ మాజుందర్ తెలిపారు. ఈ సందర్భంగా దేశాయిపేట గ్రామంలో చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న పొదుపు సంఘాల మహిళలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. చేనేత కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, చేనేత కార్మికులకు అవసరమైన సహకారం, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించి వారి ఆదాయాన్ని పెంచేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంబయమ్ ముఖ్య డిజైనర్ మరియు క్లస్టర్ హెడ్ హరిగోపాల్ దత్త, సాంకేతిక బృందం ప్రతినిధి అభిషేక్, వేటపాలెం ఏపీఎం అంజిబాబు, క్షేత్రస్థాయి కార్యనిర్వాహకురాలు శ్రీమతి పింజల శైలజ, మయూరి, చేనేత సంఘ ప్రతినిధి బుసము శ్రీనివాసరావు తదితర అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# మంగళగిరిలో వైసీపీకి షాక్.. మంత్రి లోకేశ్ సమక్షంలో టీడీపీలోకి వైసీపీ నేతలు

**సెప్టెంబర్ 28 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గంలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. వైసీపీకి చెందిన పలువురు నేతలు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆ పార్టీకి గుడ్‌బై చెప్పారు. ఈ మేరకు ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సమక్షంలో వారంతా టీడీపీలో చేరారు. మంగళగిరి పట్టణ వైసీపీ మాజీ అధ్యక్షుడు మునగాల మల్లేశ్వరరావు తన కుటుంబ సభ్యులతో కలిసి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా లోకేశ్ వారికి పసుపు కండువాలు కప్పి ఆహ్వానించారుఅలాగే ఉండవల్లికి చెందిన మాజీ ఎంపీటీసీ కళ్లం సంజీవ్ రెడ్డి, తాడేపల్లికి చెందిన వైసీపీ సీనియర్ నేత జక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నిడమర్రుకు చెందిన వైసీపీ నేత కట్టెపోగు బాబురావు టీడీపీలో చేరారు. గుంటూరు బ్రాహ్మణ సంఘం కార్యదర్శి వేమవరపు నారాయణ కూడా టీడీపీ కండువా కప్పుకున్నారు. మంగళగిరి, తాడేపల్లి, ఉండవల్లి ప్రాంతాల నుంచి పలువురు నేతలతో పాటు పలు కుటుంబాలు టీడీపీలో చేరినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ.. మంగళగిరి అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మంగళగిరిని దేశంలోనే నంబర్-1 నియోజకవర్గంగా తీర్చిదిద్దే లక్ష్యంతో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు.

# పేదలపై ధరల భారం తగ్గించాలి

## నిత్యావసర వస్తువుల ధరలు నియంత్రించాలి.. రేషన్ సరుకులు సక్రమంగా అందించాలి



**చీరాల, సెప్టెంబర్ 28 (క్రైమ్ కౌంటర్):** చీరాల తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో దళిత బహుజన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ జిలానీ నాయకత్వంలో పార్టీ నాయకులు అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా షేక్ జిలానీ మాట్లాడుతూ రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోవడంతో పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ధరలను నియంత్రించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని ప్రజలకు ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారు. పేద ప్రజలకు సబ్సిడీ ద్వారా నిత్యావసర వస్తువులతో పాటు నాణ్యమైన బియ్యాన్ని ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా సక్రమంగా అందించాలని కోరారు. అలాగే అక్రమంగా సరుకులను నిల్వ చేసి కృత్రిమ ప్రత్యేక కృషితో అమరావతి, పెదకూరపాడు మండలాలకు చెందిన 19 మంది బాధితులకు మొత్తం రూ. 8,60,789 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేశారు. కొరత సృష్టించే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని తహసిల్దార్‌ను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన పార్టీ స్థానిక నాయకులు, ప్రత్యేక కృషితో అమరావతి, పెదకూరపాడు మండలాలకు చెందిన 19 మంది బాధితులకు మొత్తం రూ. 8,60,789 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేశారు. కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేడవరపు రంగనాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు.



**క్రైమ్ కౌంటర్ :చిలకలూరిపేట–** తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర సర్వసభ్య సమావేశం బాపట్లలో ఆదివారం ఘనంగా జరిగింది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి జర్నలిస్టులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో సంఘం భవిష్యత్ కార్యాచరణ, జర్నలిస్టుల సంక్షేమం, సభ్యత్వ విస్తరణ, జిల్లా కమిటీల ఏర్పాటు తదితర అంశాలపై చర్చించుకోవడం జరిగింది. దానిలో భాగంగా నూతన కమిటీ ఎన్నిక జరగగా పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గం నుంచి తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా బి. శ్రీను నాయక్ ను రెండోసారి ఎన్నుకున్నారు. తెలుగు జర్నలిస్టు సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులకు, కమిటీలో ఎన్నుకోబడిన సహచర జర్నలిస్టులకు ఈ సందర్భంగా శ్రీను నాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శ్రీనునాయక్ నియామకం పట్ల పల్నాడు జిల్లా, చిలకలూరిపేట నియోజకవర్గ తెలుగు జర్నలిస్టు సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు, పలువురు ప్రజా సంఘాలు ప్రత్యేక అభినందనలు తెలిపి హర్షం వ్యక్తం చేసారు.

# నరసరావుపేట చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ అత్తులూరి సుబ్బారావుకు ఆర్యవైశ్య సంఘం మర్యాదపూర్వక సత్కారం



**(బెల్లంకొండ)(: క్రైమ్ కౌంటర్) (నాయక్ )**నరసరావుపేట చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షుడు అత్తులూరి సుబ్బారావు (సుబ్బు)ను బెల్లంకొండ మండల ఆర్యవైశ్య సంఘ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి దుశాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అత్తులూరి సుబ్బారావు మాట్లాడుతూ తాను గతంలో పల్నాడు జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా ఉన్నప్పుడు బెల్లంకొండ మండలం నుండి తనకు ఎంతో అద్భుతమైన సపోర్ట్ లభించిందని గుర్తుచేసుకుంటూ అందరికీ మరొకసారి అభినందనలు తెలిపారు. పేద ఆర్యవైశ్యులకు ఏ ఆపద వచ్చినా, ఎలాంటి కష్టం వచ్చినా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ మాజీ అధ్యక్షుడు ఏలూరి లక్ష్మీనారాయణ, మండల అధ్యక్షుడు ముప్పవరావు సుబ్బారావు, యువజన సంఘం అధ్యక్షుడు గొడవర్తి అయ్యప్ప, గోడవర్తి హనుమంతరావు, వెచ్చ అంకారావు, తదితరులు పాల్గొన్నారు

# బెల్లంకొండలో యథేచ్ఛగా అక్రమ లేఅవుట్లు

## జేసీ ఆదేశాలకూ బేఖాతరు!

## రాయికి నోటీసులిచ్చి చేతులు దులుపుకుంటున్న అధికారులు

**(బెల్లంకొండ)(: క్రైమ్ కౌంటర్ )(నాయక్)**పల్నాడు జిల్లా బెల్లంకొండ మండలం అక్రమ లేఅవుట్లకు అడ్డాగా మారింది. ఉన్నతాధికారుల ఆదేశాలను సైతం స్థానిక మండల అధికారులు పెడచెవిన పెడుతుండటంతో అక్రమార్కులు యథేచ్ఛగా వెంచర్లు వేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గంగిరెడ్డిపాలెం పరిధిలోని బెల్లంకొండ రోడ్డులో, హైవేల పక్కనే ఎటువంటి అనుమతులు లేని వెంచర్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. ఈ అక్రమ లేఅవుట్లపై స్థానిక పంచాయతీ అధికారులను వివరణ కోరగా, వీటికి ఎటువంటి అనుమతులు (పర్మిషన్లు) లేవని చెబుతున్నారు తప్ప, వాటిని నిలిపివేయడానికి గానీ, నిర్వాహకులపై గానీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. అధికారుల ఈ ఉదాసీన వైఖరి స్థానిక ప్రజల్లో పలు అనుమానాలకు తావిస్తోంది.

**జేసీ హెచ్చరికలు నామమాత్రమేనా?**

అక్రమ వెంచర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇందులో ఏ అధికారి నిర్లక్ష్యం వహించినా వారిపై కూడా చర్యలు తప్పవని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ (జేసీ) సృజనా శ్రీహర్ష పత్రికాముఖంగా హెచ్చరించారు. కానీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి మాత్రం అందుకు భిన్నంగా ఉంది. జేసీ ఆదేశాలను సైతం ఖాతరు చేయకుండా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.

**రాయికి నోటీసులు వింత ప్రహసనం!**

కొన్ని పత్రికల్లో అక్రమ లేఅవుట్లపై వార్తలు వచ్చినప్పుడు పంచాయతీ అధికారులు వ్యవహరిస్తున్న తీరు హాస్యాస్పదంగా మారింది. అసలైన లేఅవుట్ దారులకు,



నిర్వాహకులకు నోటీసులు ఇవ్వాల్సింది పోయి వెంచర్ సరిహద్దులుగా వేసిన బండరాళ్లకు నోటీసులు అంటించి తమ పని అయిపోయిందని చేతులు దులుపుకుంటున్నారు. అధికారుల ఇటువంటి నామమాత్రపు చర్యల వల్లే అక్రమ లేఅవుట్లు వేసేవారికి ఎటువంటి భయం లేకుండా పోయిందని, దర్జాగా వెంచర్లు వేస్తూ సామాన్యులను ముంచుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అమాయక ప్రజలను కాపాడాలిఅనుమతులు లేని ఈ అక్రమ వెంచర్లలో ప్లాట్లు కొని అమాయక ప్రజలు మోసపోయే ప్రమాదం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి ఉన్నతాధికారులు నేరుగా స్పందించి, బెల్లంకొండ మండలంలో వెలుస్తున్న అక్రమ లేఅవుట్లపై క్షేత్రస్థాయి పరిశీలన జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, తద్వారా అమాయక ప్రజలను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

# భవిష్యత్తు కోసం చూసేవారుగా కాదు... భవిష్యత్తును నిర్మించేవారుగా ఉండాలి.

## 'జెన్–జీ'యువతకు ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు పిలుపు.




**క్రైమ్ కౌంటర్ :నరసరావుపేట–** నేటి ఆధునిక కాలంలో 'జెన్–జీ'యువత భవిష్యత్తు కోసం కేవలం ఎదురుచూసే తరం కాదని, ఈ దేశ భవిష్యత్తును తమ ప్రతిభతో స్వయంగా నిర్మించే తరమని స్థానిక వాగ్దేవి కళాశాలలో సోమవారం నిర్వహించి యువత భవితకు భరోస్సా జెన్– జీ..కార్యక్రమంలో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ముఖ్య అధితిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. నేటియువత వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితంలో విజయపథంలో నడవడానికి అవసరమైన పలు కీలక అంశాలపై ఆయన సమగ్ర మార్గదర్శనం చేశారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో కేవలం కళాశాల డిగ్రీ ఒక్కటే సరిపోదని, మార్కెట్ అవసరాలకు తగ్గట్టు కంప్యూటర్, ఏఐ, ఇంగ్లీష్, కమ్యూనికేషన్, డిజిటల్ స్కిల్స్ వంటి సరికొత్త నైపుణ్యాలను నిరంతరం పెంపొందించుకోవాలని సూచించారు. కేవలం ఉద్యోగాల వేటలోనే ఆగిపోకుండా నలుగురికి ఉపాధి కల్పించే పారిశ్రామికవేత్తలుగా, స్టార్టప్ వ్యవస్థాపకులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మన ఉద్యోగాలను తీసేస్తుందనే ఆందోళన చెందకుండా, ఏఐ టూల్స్‌ను ఉపయోగించుకునే పరిజ్ఞానాన్ని పెంచుకుని ఉత్పాదకతను సాధించాలన్నారు. సోషల్ మీడియా వినియోగంపై మాట్లాడుతూ, ఇంటర్నెట్‌లో వైరల్ అయ్యే ప్రతి సమాచారం నిజం కాదని, ఏదైనా షేర్ చేసే ముందు నిజానిజాలు నిర్ధారించుకోవాలని హితవు పలికారు. సమయం అమూల్యమైనదని, ప్రతిరోజూ కొంత సమయాన్ని చదువు, నైపుణ్యాభివృద్ధి, కుటుంబం, వ్యాయామం కోసం కేటాయించాలని తెలిపారు. సరైన పౌష్టికాహారం, తగినంత నిద్ర, వ్యాయామంతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, క్షణికావేశంలో తీసుకునే ఒక్క తప్పుడు నిర్ణయం జీవితాన్ని నాశనం చేస్తుందని హెచ్చరిస్తూ మత్తు పదార్థాలకు యువత పూర్తి దూరంగా ఉండాలని స్పష్టం చేశారు. చిన్న వయసు నుంచే సంపాదన, పొదుపు, పెట్టుబడులపై అవగాహన పెంచుకుంటూ అనవసర అప్పులకు దూరంగా ఉండే ఆర్థిక క్రమశిక్షణను అలవర్చుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు లభించిన వెంటనే బాధ్యతతో విచక్షణతో వ్యవహరించి దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. ఒక పరీక్ష, ఉద్యోగం లేదా వ్యాపారంలో ఎదురయ్యే తాత్కాలిక వైఫల్యాలకు ఎట్టిపరిస్థితుల్లోనూ కుంగిపోవద్దని, పట్టుదలతో మళ్లీ ప్రయత్నించాలని విద్యార్థులకు ధైర్యం చెప్పారు. చివరిగా యువతకు స్ఫూర్తినిస్తూ.. "చదువు, నైపుణ్యం, క్రమశిక్షణ, ఆరోగ్యం, సాంకేతిక పరిజ్ఞానం అనే ఈ ఐదు అంశాలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో భాగం చేసుకోవాలి. సోషల్ మీడియా స్క్రీన్లలో కనిపించే ఆకర్షణలను చూసి మురిసిపోకుండా, నిజ జీవితంలో కష్టపడి సాధించే శాశ్వత విజయాలనే లక్ష్యంగా ఎంచుకోవాలి. మీ కుటుంబానికి, మీ నియోజకవర్గానికి, దేశానికి ఉపయోగపడే అత్యున్నత స్థాయికి ఎదగాలి"అని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ రాయల శ్రీనివాసరావు, కళాశాల ప్రిన్సిపాల్ ఓగూరి నాగేశ్వరావు, అధ్యాపకులు ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సచివాలయ ఉద్యోగులపై నిర్బంధం దారుణం.– సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్.

**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట –**తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం విజయవాడలో ఆందోళన చేపట్టిన గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులపై ప్రభుత్వం, పోలీసులు వ్యవహరించిన తీరును సిఐటియు పల్నాడు జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు సోమవారం పల్నాడు విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ ఉద్యోగుల 'ఛలో విజయవాడ' కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు ముందస్తు నిర్బంధాలు, చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం, మార్గం మధ్యలో ఉద్యోగులను అదుపులోకి తీసుకోవడం, విజయవాడలో ఆందోళన చేస్తున్న ఉద్యోగులను బలవంతంగా తరలించడం వంటి చర్యలు ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని ఆయన విమర్శించారు.

ఎన్నికల ముందు ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. ఐఆర్, పీఆర్సీ అమలు, పెండింగ్ లో ఉన్న 5 డీఏలు, ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు చెల్లించడంతో పాటు గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల నోషనల్ ఇంక్రిమెంట్లు, జూనియర్ అసిస్టెంట్ స్థాయి హోదా, సొంత మండలాల్లో నియామకాలకు అవకాశం, జీఓ నెంబర్ 11 రద్దు, తదితర డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు శాంతి యుతంగా ఆందోళన చేస్తున్న ఉద్యోగులపై పోలీసులతో అణచివేత చర్యలకు పాల్పడటం తీవ్ర అభ్యంతరకరమన్నారు. ముఖ్యంగా మహిళా ఉద్యోగులను పోలీసులు బలవంతంగా తరలించడం, లాఠీలతో చెదరగొట్టేందుకు ప్రయత్నించడం వంటి ఘటనలు చోటు చేసుకోవడం ఆందోళన కరమన్నారు.




సిఐటియు నాయకులు డి. శివకుమారి, షేక్. సిలార్ మాసూద్ లు మాట్లాడుతూ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులపై పని ఒత్తిడి పెంచుతూ సెలవు రోజుల్లోనూ విధులు నిర్వహించాలని ఆదేశిస్తూ ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని మండిపడ్డారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం, వారి గొంతును అణచివేసే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. ఉద్యోగులు ప్రభుత్వానికి వ్యతిరేకులు కాదని, తమ హక్కులు, సమస్యల పరిష్కారం కోసం మాత్రమే పోరాడుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా మొండి వైఖరి వీడి ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులపై పెట్టిన నిర్బంధాలు, కేసులు ఎత్తివేయాలని, ఆందోళన సందర్భంగా చోటుచేసుకున్న ఘటనలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2“.Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.



PRGI: APTEL/25/A2843

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 280 ప్రకాశం, సోమవారం 28- 09 - 2026 పేజీలు : 4 వెల. 2



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


# వేరుశనగ విత్తనాల్లో దోపిడీ దందా..?




- **రైతులకు విత్తనాల కష్టాలు..**
- **విత్తనాల్లో కల్తీ.. వేరుశనగ రైతుల ఆవేదన**
- **విత్తనాల వ్యాపారంలో దళారుల దందా..?**

**అచ్చంపేట, క్రైం కౌంటర్, అసోసియేట్ ఎడిటర్** ఒకవైపు వర్షాభావ పరిస్థితులు.. మరోవైపు ఎల్‌నినో ప్రభావం.. ఇంకోవైపు పెరుగుతున్న పెట్టుబడుల భారం.. ఇలా అన్నదాతకు అన్ని వైపులా ఇబ్బందులు ఎదురవుతున్న వేళ వేరుశనగ విత్తనాల విక్రయాల్లోనూ దోపిడీ జరుగుతోందని రైతులు ఆరోపిస్తున్నారు. అచ్చంపేట పట్టణ పరిధిలోని కొన్ని డికార్టిగేటర్లు, ఎరువుల దుకాణాలు, దళారులు, ఆసాముల వద్ద వేరుశనగ విత్తనాలను అధిక ధరలకు విక్రయించడంతో పాటు నాణ్యత లేని, సెకండ్‌గ్రేడ్ విత్తనాలను కలిపి అంటగడుతున్నారని స్థానిక రైతులు వాపోతున్నారు. విత్తనాల నాణ్యత, ధర, బరువుపై స్పష్టత లేకపోవడంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### రూ.16 వేల నుంచి రూ.16,700 వరకు

వేరుశనగ విత్తనాల బస్తాకు రూ.16 వేల నుంచి రూ.16,700 వరకు వసూలు చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇందులో సుమారు 30 శాతం వరకు నాణ్యత లేని, సెకండ్‌గ్రేడ్ విత్తనాలను కలుపుతున్నారని చెబుతున్నారు. విత్తనాల నాణ్యతపై ప్రశ్నిస్తే కొందరు వ్యాపారులు 'ఇష్టం ఉంటే తీసుకో.. లేకుంటే లేదు' అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెట్టుబడులు పెరిగిపోతున్న పరిస్థితుల్లో నాణ్యత లేని విత్తనాలు కొనుగోలు చేస్తే మొలక శాతం తగ్గి మరింత నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని అంటున్నారు.

### 49 కిలోలేనా..?

విత్తనాల బరువులోనూ అక్రమాలు జరుగుతున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. 50 కిలోల బస్తా పేరుతో 49 కిలోల వేరుశనగ విత్తనాలే ఇస్తున్నారని చెబుతున్నారు. గన్నీ బ్యాగు బరువును తగ్గిస్తున్నామని కొందరు వ్యాపారులు చెబుతున్నట్లు రైతులు అంటున్నారు. ప్రస్తుతం మార్కెట్లో గన్నీ బ్యాగు ధర సుమారు రూ.20 ఉండగా.. కిలో వేరుశనగ విత్తనాల ధర సుమారు రూ.160 వరకు ఉందని, అలాంటప్పుడు బస్తా పేరుతో కిలో విత్తనాలను తగ్గించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. బస్తా బరువు, విత్తనాల నికర బరువుపై అధికారులు తనిఖీలు నిర్వహించి వాస్తవాలను వెల్లడించాలని కోరుతున్నారు.

### వ్యాపారులు, మిల్లర్లు, దళారుల కుమ్మక్కు..?

ఎరువుల దుకాణదారులు, డికార్టిగేటర్ నిర్వాహకులు, పల్లి మిల్లుల యజమానులు, ఆసాములు, దళారులు కలిసి రైతులను మోసం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. విత్తనాల కొనుగోలు సమయంలో రైతులకు నాణ్యత, రకం, నికర బరువు, ధరకు సంబంధించిన వివరాలు స్పష్టంగా తెలియజేయాలని కోరుతున్నారు. విత్తనాల నమూనాలను సేకరించి నాణ్యత పరీక్షలు నిర్వహించడంతో పాటు, విక్రయిస్తున్న కేంద్రాలకు అనుమతులు ఉన్నాయా లేదా అనే విషయాన్ని అధికారులు పరిశీలించాలని రైతులు కోరుతున్నారు.

### 'మేం ఎలా బతకాలి..?'

అచ్చంపేట పట్టణానికి చెందిన రైతు వలిశెట్టి మోహన్ మాట్లాడుతూ.. "తీవ్రమైన నీటి ఎద్దడి, వర్షాభావ పరిస్థితులతో ఇప్పటికే రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఆరుగాలం కష్టపడి పంట పండించినా మార్కెట్లో దళారుల దోపిడీ తప్పడం లేదు. ఇప్పుడు విత్తనాల విషయంలోనూ నష్టపోవాల్సి వస్తోంది. నాణ్యత లేని విత్తనాలు అంటగడితే పంటపై ప్రభావం

2లో

# రూ. 2,692.34 కోట్ల నిధులు విడుదల

## - అక్టోబర్ 1 ఉదయం నుంచే పంపిణీ



**క్రైం కౌంటర్, అసోసియేట్ ఎడిటర్ (జి.రమేష్)**రాష్ట్రంలోని ఎన్టీఆర్ భరోసా పింఛనుదారులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. అక్టోబర్ 1వ తేదీ ఉదయం నుంచే యథావిధిగా పింఛన్ల పంపిణీ ప్రారంభించ నున్నట్లు రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వెల్లడించారు. గతంలో ప్రకటించిన సమయ మార్పులతో సంబంధం లేకుండా.. ప్రతి నెల మాదిరిగానే ఉదయం 6.30 గంటల నుంచే లబ్ధిదారుల ఇంటి వద్ద పింఛన్ల పంపిణీ చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు.

### రూ.2,692.34 కోట్లు విడుదల

అక్టోబర్ నెలకు సంబంధించి ప్రభుత్వం ఇప్పటికే రూ.2,692.34 కోట్ల నిధులను విడుదల చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. ఇందులో రూ.2,692.28 కోట్లను గ్రామ పంచాయతీలు, వార్డు ఖాతాలకు జమ చేయగా.. రూ.6 లక్షలను గజపతినగరం మండలంలోని ఎన్ఎస్ఏపీ పింఛనుదారుల ఖాతాలకు డీబీటీ ద్వారా జమ చేయనున్నట్లు తెలిపారు.

### సెప్టెంబర్ 30 నుంచే ఏర్పాట్లు

బ్యాంకు ఉద్యోగుల సమ్మె విరమించడంతో బ్యాంకింగ్ కార్యకలాపాలకు ఎలాంటి ఆటంకాలు లేవని మంత్రి తెలిపారు. ముందస్తు ప్రణాళిక ప్రకారం పింఛన్ల పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. సెప్టెంబర్ 30వ తేదీనే స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు సిబ్బంది బ్యాంకుల నుంచి పింఛను నగదును ఉపసంహరించుకుని.. మరుసటి రోజు ఉదయం నుంచి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి నగదు అందజేస్తారని వివరించారు.

### అధికారులకు మంత్రి ఆదేశాలు

పింఛన్ల పంపిణీలో ఎలాంటి ఆలస్యం లేకుండా చూడాలని జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, బ్యాంకర్లతో సమన్వయం చేసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈ నెల 30వ తేదీ నాటికి అవసరమైన నగదు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని 61.80 లక్షల మంది పింఛనుదారులకు ప్రతి నెలా ఒకటో తేదీనే సకాలంలో పింఛన్లు అందించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు.

# విజయవాడ సీఐ అలీ మృతిలో కొత్త కోణం..

## - అనుమానాస్పద మృతిగా కేసు నమోదు



**విజయవాడ, క్రైం కౌంటర్, అసోసియేట్ ఎడిటర్ (జి.రమేష్)**విజయవాడలో బందోబస్తు విధుల్లో అస్వస్థతకు గురై మరణించిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) షేక్ అహ్మద్ అలీ (54) మృతి కేసు అనూహ్య మలుపు తిరిగింది. ఇది సహజ మరణం కాదని, తోపులాటలో ఆయన కిందపడిపోవడమే మృతికి కారణమని తోటి సిబ్బంది ఆరోపించడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కానిస్టేబుల్ సుధాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సత్యనారాయణపురం పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు.

### తోపులాట వల్లే మరణం..?

విజయవాడలో సచివాలయ ఉద్యోగులు చేపట్టిన నిరసన కార్యక్రమంలో బందోబస్తు విధుల్లో ఉన్న సీఐ అలీని ఆందోళనకారులు నెట్టేశారని, ఈ తోపులాటలో ఆయన కిందపడిపోయారని కానిస్టేబుల్ సుధాకర్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. కిందపడిన తర్వాత ఆయనకు తీవ్రమైన శ్వాస ఇబ్బందులు తలెత్తాయని, ఆ తర్వాతే గుండెపోటుకు గురయ్యారని తెలిపారు. ఈ ఫిర్యాదుతో సీఐ మృతిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, ఘటన జరిగిన తీరుపై విచారణ ప్రారంభించారు.

### అంతకుముందు ఏం జరిగిందంటే..

ఆదివారం స్వర్ణ గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగుల నిరసనల నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉదయం 6 గంటల నుంచే సీఐ అలీ విధుల్లో ఉన్నారు. ధర్నాచౌక్/అలంకార్ సెంటర్ వద్ద విధుల్లో ఉండగా, ఆయనకు స్వల్పంగా ఛాతీలో నొప్పి వచ్చింది. వెంటనే సూర్యారావుపేటలోని ఓ ఆసుపత్రికి వెళ్లి పరీక్ష చేయించుకున్నారు. అక్కడ కాస్త ఉపశమనం లభించడంతో తిరిగి విధుల్లో చేరారు. అలంకార్ సెంటర్ వద్ద సుమారు 10 నిమిషాల పాటు నిలబడిన తర్వాత ఆయన మరోసారి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వెంటనే సిబ్బంది ఆయన్ను జీపులో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే స్పృహ కోల్పోయారు. ఆయన్ను ఆంధ్ర హార్ట్ అండ్ బ్రెయిన్ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడేందుకు ప్రయత్నించారు. అయితే, అప్పటికే ఆయన గుండెపోటుతో మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ప్రస్తుతం కానిస్టేబుల్ ఫిర్యాదు నేపథ్యంలో పోలీసులు ఈ కేసును కొత్త కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. ఘటన జరిగిన సమయంలో అక్కడి పరిస్థితులు, తోపులాట వాస్తవాలు, సీసీటీవీ ఫుటేజీ వంటి వివరాలను సేకరించే పనిలో నిమగ్నమయ్యారు.

# అభిమాని కొత్త బైక్ నడిపిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



**కావలి, కంచర్ల మల్లికార్జున రావు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,**ప్రజాప్రతినిధిగా అధికార దర్పం ప్రదర్శించకుండా, ప్రజలతో మమేకమవుతూ వారిలో ఒకరిగా ఉండే కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి మరోసారి తన నిరాడంబరతను చాటుకున్నారు. తన వద్దకు వచ్చిన ఒక సామాన్య అభిమాని కోరికను మన్నించి, అతడు కొనుగోలు చేసిన కొత్త బైక్‌ను స్వయంగా నడిపి అందరినీ ఆశ్చర్యపరిచారు.

అల్లూరు మండలం తూర్పు గోగులపల్లి గ్రామానికి చెందిన నిరంజన్ అనే యువకుడు ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి వీరాభిమాని. ఇటీవల అతడు కొత్త ద్విచక్ర వాహనాన్ని కొనుగోలు చేశాడు. తన అభిమాన నాయకుడి చేతుల మీదుగానే ఈ బైక్ ప్రారంభం కావాలని మనస్ఫూర్తిగా కోరుకున్న నిరంజన్, ఎమ్మెల్యే వద్దకు వచ్చి తన ఆకాంక్షను తెలియజేశాడు. అభిమాని విన్నపాన్ని ఏమాత్రం కాదనని ఆయన, ఎంతో ఆప్యాయంగాస్పందించారు.కేవలం పూజ చేసి తాళాలను ఇవ్వడంతో సరిపెట్టకుండా, స్వయంగా ఆ కొత్త బైక్‌పై ఎక్కి డ్రైవ్ చేసి అభిమానిని ఆనంద డోలికల్లో ముంచెత్తారు. అనంతరం వాహనం తాళాలను నిరంజన్ చేతికి అందిస్తూ, ఆల్ ది బెస్ట్ చెప్పారు. ప్రయాణంలో ఎల్లప్పుడూ జాగ్రత్తలను పాటిస్తూ సురక్షితంగా నడపాలని సూచించారు. ఒక ఎమ్మెల్యే అయి ఉండి, సొంత కుటుంబ సభ్యుడిలా తన బైక్ నడిపి శుభాకాంక్షలు తెలపడంతో నిరంజన్ ఉబ్బితబ్బిబ్బయ్యాడు. నిరంతరం కార్యకర్తలకు, ప్రజలకు అండగా ఉంటూ ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి కనబరుస్తున్న ఈ ఆత్మీయ శైలి సర్వత్రా ప్రశంసలు అందుకుంటోంది.

# వేరుశనగ విత్తనాల్లో దోపిడీ దందా..?

పడుతుంది. అధికారులు వెంటనే స్పందించి తనిఖీలు నిర్వహించి రైతులకు న్యాయం చేయాలి" అని కోరారు.

**అనుమతులు లేకుండానే విక్రయాలా..?**

డికార్టిగేటర్లు, ఎరువుల దుకాణాల్లో వేరుశనగ విత్తనాల విక్రయాలకు అనుమతి లేదని అచ్చంపేట మండల వ్యవసాయ అధికారి కృష్ణయ్య తెలిపారు. రైతులు ఎక్కడైనా అనధికారికంగా విత్తనాలు విక్రయిస్తున్నట్లు గుర్తించినా, నాణ్యతపై అనుమానం ఉన్నా వ్యవసాయ శాఖకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫిర్యాదులు అందితే తప్పకుండా పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**సింగిల్ విండోల్లో ఉచిత విత్తనాలు**

లైసెన్స్ పొందిన సింగిల్ విండో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ద్వారా రైతులకు 90 కిలోల వేరుశనగ విత్తనాలను ఉచితంగా అందిస్తున్నామని వ్యవసాయ అధికారి తెలిపారు. రైతులు అనధికారికంగా విత్తనాలు కొనుగోలు చేయకుండా సింగిల్ విండో కేంద్రాల నుంచే విత్తనాలు తీసుకోవాలని సూచించారు. మరోవైపు రైతులు చేస్తున్న ఆరోపణల నేపథ్యంలో విత్తనాల విక్రయ కేంద్రాలపై వ్యవసాయ శాఖ అధికారులు తక్షణమే తనిఖీలు నిర్వహించి నాణ్యత, నికర బరువు, ధరలపై స్పష్టత ఇవ్వాలని అన్నదాతలు కోరుతున్నారు.

# ఆత్మ నూన్యత భావాన్ని విడనాడాలి!కలెక్టర్ పి. రాజబాబు



**ఒంగోలు క్రైంకౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు,** స్వర్గీయ గుర్రం జాషువా 131 జయంతిని ప్రకాశం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారంఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పి రాజాబాబు గుర్రం జాషువా విగ్రహానికి పూలమాలలను వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్రం జాషువా పీడిత వర్గాల పరిస్థితిని ఆనాటి పరిస్థితులను వివరించే విధంగా దేవునికి చెప్పడానికి దగ్గరగా ఉండే విధంగా తలకిందులుగా వేలాడే గబ్బిలాన్ని ఎంచుకొని గబ్బిలం వంటి విప్లవాత్మక రచనను రచించారు అన్నారు. ఈయన తప్ప ఇంకెవరూ రాయలేనంత విధంగా రచనలను కొనసాగించారు అన్నారు. విశ్వనాథ సత్యనారాయణ తో ఆ రోజులలో పోటీ తత్వం ఉండేది అన్నారు. అణగారిన వర్గాలు దళితులు అనేది మనం చూసే దృక్పథంలో తప్ప తెలివిలో లో కాదని ఆయన అన్నారని తెలిపారు. గుర్రం జాషువా తప్ప వేరే ఎవరూ ఇటువంటి కవితలు రాయలేరని అనిపించుకున్నారన్నారు. ఆయన ఆశయాలు సంస్కరణకు అనుగుణంగా మేధా సంపత్తిని పెంపొందించుకొని ఆత్మనూన్యత భావాన్ని విడనాడి సమాజంలో ముందుండాలని ఆయన కొనియాడారు. ఈకార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




**క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా....**

మున్సిపల్ ఎన్నికలకు సిద్ధమౌతున్న ఇరుపార్టీల నేతలు...

చైర్మన్ సీటు కోసం ప్రయత్నాలు మొదలెట్టిన అధికార పార్టీ నేతలు

కూటమిలో ఆసామాజిక వర్గానికే నా సీటు...

మార్కాపురం మున్సిపాలిటీ లో మున్సిపల్ ఎన్నికలు ముంచుకొస్తుండడంతో ఎవరికి వారు ప్రయత్నాలు చేస్తున్న ఇరుపార్టీలకు చెందిన నేతలు...

ఈసారి జరిగే మున్సిపల్ ఎన్నికలు గతంలో జరిగిన విధంగా కాకుండా రెండు ఓట్లు వేసే విధానాన్ని తెరపైకి తెచ్చిన ప్రభుత్వం....

ఒకటి చైర్మన్ ఓటు రెండవది కౌన్సిలర్ ను ఎన్నుకొనే విధానం అమలు...ఈ విధానం ద్వారా చైర్మన్ గా పోటీ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్న అధికారపార్టీకి చెందిన ఆశావహులు....ప్రతిపక్ష పార్టీ కూడా మేము కూడా తగ్గేదే... లేదు అనే విధంగా ఈ ఎన్నికల్లో ఎలాగైనా సరే బలమైన గెలిచే సత్తా ఉన్న చైర్మన్ అభ్యర్థినీ నియోజకవర్గ ఇంచార్జ్ సిద్ధం చేసి పెట్టినట్టు సమాచారం...?

ఏది ఏమైనా ఇరు పార్టీల నేతలు ఎవరి ప్రయత్నాలు వారు మొదలు పెట్టడంతో వేడెక్కిన పట్టణం వాతావరణం...

# యువత భవితకు కార్యక్రమము



**క్రైం కౌంటర్ ప్రతినిధి టి. నాగ బ్రహ్మం కందుకూరు రూరల్**,పట్టణంలోని బిఆర్ ఆక్స్ఫర్డ్ ., శ్రీ వివేక డిగ్రీ కళాశాల విద్యార్థులతో నిర్వహించిన "యువత భవితకు భరోసా" కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తో కలిసి, ఎమ్మెల్యేఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువత సమున్నత లక్ష్యాలు, ఆశయాలతో, జ్వాజ్వల్యమానమైన భవిష్యత్తు వైపు అడుగులు వేయాలన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా నూతన విద్యావిషయక అంశాలను ఆకలింపు చేసుకుని నవనవోన్మేషంగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు .విద్యార్థులు క్రమశిక్షణ ,సమయపాలనతో తమ జీవితాలను మెరుగుపరుచుకోవాలని ఎంపీ. వేమిరెడ్డి సూచించారు.



**క్రైమ్ కౌంటర్ న్యూస్..... మార్కాపురం జిల్లా....** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీతవివిధ సమస్యలపై కలెక్టర్‌కు అర్జీలు సమర్పిస్తున్న ప్రజలుఅర్జీలను పరిశీలించి సమస్యల వివరాలను అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశంప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు కలెక్టర్ సూచనఅర్జీల పరిష్కారంలో జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు....



**క్రైమ్ కౌంటర్ న్యూస్.... ప్రకాశం జిల్లా.....** రేపు ఒంగోలు కి రానున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇటీవల మరణించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత కాకుమాను రాజశేఖర్ కుటుంబాన్ని పరామర్శించనున్న జగన్

ఉదయం 10 గంటలకు హెలికాప్టర్ ద్వారా ఒంగోలుకు చేరుకొనున్న జగన్

ఒంగోలు క్లౌపేటలోని కాకుమాను రాజశేఖర్ కుటుంబాన్ని పరామర్శించనున్న జగన్.....

# జన సమీకరణపై ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి దృష్టి

**కావలి కంచర్ల మల్లికార్జునరావు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,** పల్లె పండుగ 3.0 కార్యక్రమాన్ని ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండలంలోని రామాపురం గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంగళవారం మధ్యాహ్నం ప్రారంభించనున్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ సహా పలువురు నేతలు హాజరవుతున్నారు. ఈ నేపథ్యంలో కావలి నియోజకవర్గం నుంచి భారీగా జన సమీకరణ జరిపేందుకు ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి సిద్ధమయ్యారు. నియోజకవర్గం నుంచి సుమారు 15వేల మందిని సభకు తరలించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మూడు రోజుల నుంచి కావలి పట్టణం,నాలుగు మండలాల వారీగా ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేశారు. మహిళలు, యువత, పార్టీ అనుబంధ సంఘాల నేతలు, కార్యకర్తలు, ఇంకా అన్ని వర్గాల వారిని తరలించేలా దృష్టి పెట్టారు.– ఈ కార్యక్రమం కోసం నియోజకవర్గ పరిశీలకుడిగా నియమితులైన ఎమ్మెల్యే నక్క ఆనంద్ బాబు, ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మండలాల పరిశీలకులు కూడా నియోజకవర్గస్థాయి నేతలతో జన సమీకరణపై చర్చించారు.కావలి నియోజకవర్గానికి 300 కి పైగా బస్సులు కేటాయించారు. ఇది కాకుండా సొంత వాహనాలలో బయలుదేరేందుకు కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు సిద్ధమవుతున్నారు.మరోవైపు సభ కోసం తరలి వెళు న్న వేలాదిమందికి, కావలి నియోజకవర్గం పలు ప్రాంతాలలో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో భోజన వసతి ఏర్పాటు చేశారు.. ప్రత్యేక టీంలు ఏర్పాటు చేసి బస్సులోనే భోజనాన్ని ప్రతి ఒక్కరికి అందజేసే విధంగా ఏర్పాటు చేస్తున్నారు.గ్రామాలనుంచి బయలుదేరే ప్రతి బస్సుకు, పార్టీ నాయకులు, వివిధ శాఖలకు సంబంధించిన ఒక్కొక్కరిని బాధ్యుడిగా నియమించారు.

# జన సమీకరణపై ముఖ్యనేతల సమావేశం

**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** పల్లె పండుగ 3.0 కార్యక్రమాన్ని ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండలంలోని రామాపురం గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంగళవారం మధ్యాహ్నం ప్రారంభించనున్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ సహా పలువురు నేతలు హాజరవుతున్నారు. ఈ నేపథ్యంలో కందుకూరు నియోజకవర్గం నుంచి భారీగా జన సమీకరణ జరిపేందుకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సిద్ధమయ్యారు. నియోజకవర్గం నుంచి సుమారు 10 వేల మందిని సభకు తరలించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మూడు రోజుల నుంచి కందుకూరు పట్టణం, ఐదు మండలాల వారీగా ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేశారు. మహిళలు, యువత, పార్టీ అనుబంధ సంఘాల నేతలు, కార్యకర్తలు, ఇంకా అన్ని వర్గాల వారిని తరలించేలా దృష్టి పెట్టారు.ఈ కార్యక్రమం కోసం నియోజకవర్గ పరిశీలకుడిగా నియమితులైన మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, మండలాల పరిశీలకులు సహా నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు కూడా నియోజకవర్గస్థాయి నేతలతో జన సమీకరణపై చర్చించారు. ఇప్పటికే విజయవాడ, గుంటూరు, ఒంగోలు ప్రాంతాల నుంచి నియోజకవర్గానికి 200 కి పైగా ఆర్టీసీ బస్సులు కేటాయించారు. ఇది కాకుండా సొంత వాహనాలలో బయలుదేరేందుకు కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు సిద్ధమవుతున్నారు.మరోవైపు సభ కోసం తరలి వెళ్తున్న వేలాదిమందికి, మాలకొండ సమీపంలో జాతీయ రహదారి పక్కన, రాజుగారి కొష్టాల వద్ద ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఆధ్వర్యంలో భోజన వసతి ఏర్పాటు చేశారు. అక్కడ



ఏర్పాట్లను నేతలు దేవినేని ఉమామహేశ్వరరావు, ఇంటూరి నాగేశ్వరరావులు సోమవారం సాయంత్రం పరిశీలించారు. గ్రామాలనుంచి బయలుదేరే ప్రతి బస్సుకు, వివిధ శాఖలకు సంబంధించిన ఒక్కొక్కరిని బాధ్యుడిగానియమించారు. ఈ కార్యక్రమాల్లో నియోజకవర్గ పార్టీ పరిశీలకురాలు ఎం.శ్రావణిరెడ్డి, పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీల అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, జనిజర్ల నాగరాజు, బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, పూరిమిట్ల గురునాథం, మాదాల లక్ష్మీ నరసింహం, మండలాల పరిశీలకులు డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, చదలవాడ చంద్రశేఖర్, పోకూరి రవీంద్రబాబు, గుండవరపు పద్మావతి, తాళ్లపల్లి సత్యనారాయణ, నియోజకవర్గ నేతలు పాల్గొన్నారు.

# మహాకవి గుర్రం జాషువా జయంతి వేడుకలు




**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** మండలం లోని పాలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహాకవి గుర్రం జాషువా జయంతి సోమవారంవేడుకలు ఘనంగా జరిగాయిజాషువా చిత్రపటానికి పూలమాల అలంకరణ అనంతరం తెలుగు ఉపాధ్యాయులు చదలవాడ కోటేశ్వరరావు మాట్లాడుతూ జాషువా ప్రజాకవి మహాకవి విశ్వ సామ్రాట్ గా పేరు ప్రఖ్యాతులు పొందారని ఆనాటి సమాజంలో ఉన్న కులమతాలకి వ్యతిరేకంగా మూఢాచారాలకు వ్యతిరేకంగా అంటరానితనానికి వ్యతిరేకంగా కవిత్వమనే ఆయుధంతో ఎదిరించి పోరాడేరని ప్రజల సమస్యల్ని తన కవిత్వంగా ఎంచుకొని పద్యాలు రాసినందున ఆయన ఇంకా ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచాడని చెబుతూ ముఖ్యంగా పౌరాణిక నాటకాలకు కాలం చెల్లినప్పటికీ సత్యహరిచంద్ర లాంటి నాటకాలు అక్కడక్కడ ప్రదర్శింపబడుతున్నాయంటే అందులోని పద్యాలు జాషువా గారు రాయబట్టే అవి ఇంకా ప్రజల నాలుకల మీద నాట్యం చేస్తూ ప్రదర్శించబడుతున్నాయని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు వ్యాసరచన పోటీలు డ్రాయింగ్ పోటీల నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు.ప్రధానోపాధ్యాయులు కల్లగుంట మోహన్ రావు అధ్యక్షతన నిర్వహించిన ఈ జయంతి వేడుకలలో పాఠశాల ఉపాధ్యాయులు రమణయ్య మల్లికార్జునరావు సుబ్బారావు సుప్రియ మేడం బాపయ్య వెంకట్రావు బ్రహ్మయ్య రాధమ్మ మేడం అనంతరం విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేశారు.

# ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలి

## జన సమీకరణపై ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి కృష్ణారెడ్డి ఫుల్ ఫోకస్

## కావలి నియోజకవర్గం నుంచి 15 వేల మందిని తరలించేలా ఏర్పాట్లు

## 300కి పైగా బస్సులు

## పలు వాహనాల్లో బయలుదేరేందుకు సిద్ధమవుతున్న మూడు పార్టీల శ్రేణులు

## సభకు వెళ్లే ప్రతి ఒక్కరికి భారీగా భోజన వసతి

## ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి,నేతలు...



– పల్లె పండుగ 3.0 కార్యక్రమాన్ని ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండలంలోని రామాపురం గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు మంగళవారం మధ్యాహ్నం ప్రారంభించనున్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ సహా పలువురు నేతలు హాజరవుతున్నారు.

– ఈ నేపథ్యంలో కావలి నియోజకవర్గం నుంచి భారీగా జన సమీకరణ జరిపేందుకు ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి గారు సిద్ధమయ్యారు. నియోజకవర్గం నుంచి సుమారు 15వేల మందిని సభకు తరలించేందుకు ఏర్పాటు చేస్తున్నారు.

– ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి గారి ఆధ్వర్యంలో మూడు రోజుల నుంచి కావలి పట్టణం,నాలుగు మండలాల వారీగా ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేశారు. మహిళలు, యువత, పార్టీ అనుబంధ సంఘాల నేతలు, కార్యకర్తలు, ఇంకా అన్ని వర్గాల వారిని తరలించేలా దృష్టి పెట్టారు.

– ఈ కార్యక్రమం కోసం నియోజకవర్గ పరిశీలకుడిగా నియమితులైన ఎమ్మెల్యే నక్క ఆనంద్ బాబు, ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మండలాల పరిశీలకులు కూడా నియోజకవర్గస్థాయి నేతలతో జన సమీకరణపై చర్చించారు.

– కావలి నియోజకవర్గానికి 300 కి పైగా బస్సులు కేటాయించారు. ఇది కాకుండా సొంత వాహనాలలో బయలుదేరేందుకు కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు సిద్ధమవుతున్నారు.

– మరోవైపు సభ కోసం తరలి వెళ్తున్న వేలాదిమందికి, కావలి నియోజకవర్గం పలు ప్రాంతాలలో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో భోజన వసతి ఏర్పాటు చేశారు.. ప్రత్యేక టీంలు ఏర్పాటు చేసి బస్సులోనే భోజనాన్ని ప్రతి ఒక్కరికి అందజేసే విధంగా ఏర్పాటు చేస్తున్నారు..

– గ్రామాలనుంచి బయలుదేరే ప్రతి బస్సుకు, పార్టీ నాయకులు, వివిధ శాఖలకు సంబంధించిన ఒక్కొక్కరిని బాధ్యుడిగా నియమించారు.

# అర్జీలకుపరిష్కారంచూపాలి! జెసి:కల్పనా కుమారి

**ఒంగోలు క్రైకౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు,**కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్ లో సోమవారం నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి పాల్గొని, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి వినతులను అర్జీలను నేరుగా స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగా తమ సమస్యలను విన్నవించుకోవడానికి వచ్చిన బాధితుల నుండి ఈ రోజు మొత్తం 307 అర్జీలు నమోదయ్యాయి. జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి ప్రతి ఒక్కరి సమస్యను ఓపిగ్గా విని, వాటి తక్షణ పరిష్కారం కోసం సంబంధించిన విభాగాధిపతులకు మార్గదర్శనం చేశారు.

అర్జీల స్వీకరణ అనంతరం అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె అధికారులకు పలకీకీలక సూచనలు, స్పష్టమైన ఆదేశాలునుజారీ చేశారు. పిజిఆర్ఎస్ ద్వారా ప్రజల నుండి వచ్చే ప్రతి అర్జీ అత్యంత కీలకమైనదని, అధికారులు వాటిపై ప్రత్యేక దృష్టి సారించి నిర్దేశిత కాలపరిమితిలోగా పూర్తి స్థాయిలో పరిష్కారం చూపాలని తేల్చి చెప్పారు. అర్జీలను పరిష్కరించడంలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని, అర్జీదారుడు పూర్తి సంతృప్తి చెందేలా క్షేత్రస్థాయి పరిశీలన పక్కాగా జరగాలని ఆదేశించారు.

అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఒకే సమస్యపై ప్రజలు పదేపదే కలెక్టరేట్ చుట్టూ



తిరిగే పరిస్థితి రాకూడదని, పునరావృతమయ్యే (రీ-ఓపెన్) అర్జీల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ముఖ్యంగా భూసంబంధిత, రెవెన్యూ మరియు ఇతర శాఖల మధ్య నలిగిపోయే సమస్యలలో విభాగాలు పరస్పర సమన్వయంతో వ్యవహరించి వేగవంతంగా బాధితులకు న్యాయం చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# అమరవీరుడు భగత్ సింగ్ 119వ జయంతి వేడుకలు



**పామూరు, సెప్టెంబర్ 28, క్రైం కౌంటర్ (ఏడుకొండలు)** భగత్ సింగ్ రచనలు, ఆశయాలు నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నా యి అని మార్కాపురం జిల్లా కార్యదర్శి ఎం ఎల్ నారాయణ అన్నారు. మండల కేంద్రమైన పామూరు పట్టణంలోని కందుకూరు రోడ్ లో భగత్ సింగ్ 119వ జయంతి వేడుకలు సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం సిపిఐ మండల నాయకులు భగత్ సింగ్ విగ్రహమున కు పూలమాలవేసి ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సంగ్రామంలో యువతకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన విప్లవ వీరుడు భగత్ సింగ్ 1907 సెప్టెంబర్ 28న పంజాబ్‌లోని లయల్‌పూర్ జిల్లా బంగ గ్రామంలో కిషన్ సింగ్, విద్యావతి దంపతులకు జన్మించారు. చిన్నతనం నుంచే దేశభక్తి భావాలు అలవర్చుకున్నారు. జలియన్ వాలాబాగ్ ఊచకోత (1919) ఆయనను తీవ్రంగా కదిలించింది. 1924లో హిందుస్థాన్ రిపబ్లికన్ అసోసియేషన్‌లో చేరారు. తరువాత చంద్రశేఖర్ ఆజాద్‌తో కలిసి హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ స్థాపించారు. లాలా లజపతిరాయ్ మృతికి కారణమైన బ్రిటిష్ అధికారిపై ప్రతీకారంగా 1928లో సాండర్స్‌ను హతమార్చారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి పాలపర్తి మస్తాన్ రావు మాట్లాడుతూ 1929 ఏప్రిల్ 8న బటుకేశ్వర్ దత్‌తో కలిసి ఢిల్లీ అసెంబ్లీలో బాంబులు విసిరి "ఇంక్విలాబ్ జిందాబాద్" నినాదాలు చేశారు. ఎవరికీ హాని కలగకుండా జాగ్రత్తపడి, స్వచ్ఛందంగా లొంగిపోయారు.లాహోర్ కుట్ర కేసులో మరణశిక్ష విధించబడి, 1931 మార్చి 23న రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లతో కలిసి లాహోర్ జైలులో ఉరితీయబడ్డారు. కేవలం 23 ఏళ్ల వయసులోనే అమరుడయ్యారు అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పాలపర్తి మస్తాన్ రావు , వజ్రాల సుబ్బారావు, సూరిబాబు, ఆకుల మోహన్ రావు,పేరం రఘునాథరెడ్డి, దేవకుమార్, సిఎస్పురం మండల కార్యదర్శి ఎస్ కే వై పెద్ద మస్తాన్ , మౌలాలి, ఆదిలక్ష్మమ్మ కంట. చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.. అనంతరం కడపలో జరిగే ప్రదర్శన, బహిరంగసభ కు సిపిఐ నాయకులు కార్యకర్తలు బయలుదేరారు.

# జిల్లాస్థాయి పీజీఆర్ఎస్‌కు 200 అర్జీలు

**క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 28:**జిల్లాస్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ పీజీఆర్ఎస్‌లో ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీని ప్రాధాన్యతతో పరిశీలించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి పీజీఆర్ఎస్‌లో జేసీ అధికారులతో కలిసి ప్రజల నుంచి 200 అర్జీలు స్వీకరించారు. ఇందులో రెవెన్యూ శాఖకు 67, పోలీస్ శాఖకు 29, ఎంఏయూడీకి 22, సహకార శాఖకు 17 అర్జీలు అత్యధికంగా అందాయి.ప్రజలు సమర్పించే ప్రతి అర్జీ వెనుక ఒక సమస్యతో పాటు ఆశ, నమ్మకం ఉంటుందని జేసీ పేర్కొన్నారు. అవసరమైన సందర్భాల్లో అర్జీదారులతో నేరుగా మాట్లాడి సమస్య స్వరూపాన్ని తెలుసుకోవాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకుని సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న అర్జీలను ఎప్పటికప్పుడు సమీక్షించాలని స్పష్టం చేశారు.అర్జీల పరిష్కారంలో జాప్యం జరిగితే అందుకు గల కారణాలను పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పారదర్శకత, జవాబుదారీతనంతో పనిచేసి ప్రభుత్వంపై ప్రజలకు మరింత నమ్మకం కలిగేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఆర్వో ఎం. లక్ష్మీనరసింహం, గుమ్మడి గోపాలకృష్ణ, సృజనాత్మక, సంస్కృతి సమితి చైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి, భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు తేధికారి జి. జ్యోతి, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# పట్టాభిరామ ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**అన్నమయ్య జిల్లా వాల్మీకిపురం శ్రీ పట్టాభిరామస్వామి ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో టీటీడీ పాలకవర్గ చైర్మన్ బి.ఆర్. నాయుడు , పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కుప్పం ఇన్చార్జి కంచర్ల శ్రీకాంత్, ఇతర ఎమ్మెల్యేలు, టీటీడీ పాలకవర్గ సభ్యులు, టీడీపీ ఇన్‌చార్జ్‌లతో కలిసి పూజలను నిర్వహించి శంకు స్థాపన చేశారు.రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై శ్రీ పట్టాభిరామస్వామి వారి కృప ఎల్లప్పుడూ ఉండాలని ప్రత్యేక పూజలను నిర్వహిచారు.

# వైసీపీ నుంచి టిడిపిలో చేరికలు



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి మన్యశ్రీ నారా చంద్రబాబునాయుడు నాయకత్వంపై నమ్మకంతో కుప్పం అభివృద్ధిలో తాము భాగం కావాలంటే వైసిపి నుండి పలువురు నాయకులు సోమవారం టిడిపిలో చేరారు. కుప్పం ఇన్చార్జి , ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్ వారికి పార్టీ కండువాలను వేసి కప్పి టిడిపి కుటుంబంలోకి ఆహ్వానించారు.

# జాషువా సాహిత్యం సమాజానికి స్ఫూర్తి-మంత్రి కందుల దుర్గేష్





**క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 28:**సామాజిక అసమానతలు, వివక్షకు వ్యతిరేకంగా తన కలంతో పోరాడిన మహాకవి గుర్రం జాషువా సాహిత్యం సమాజానికి స్ఫూర్తిదాయకమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. విజయవాడ కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య కళా వేదికలో సోమవారం గుర్రం జాషువా 131వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాషువా చిత్రపటానికి మంత్రి పూలమాల వేసి నివాళులర్పించారు.

అణగారిన వర్గాల వేదనలను తన సాహిత్యం ద్వారా సమాజం దృష్టికి తీసుకువచ్చిన జాషువా మానవ హక్కులు, సమానత్వం కోసం అక్షరాన్ని ఆయుధంగా మలిచారని మంత్రి పేర్కొన్నారు. ఆయన ఆశయాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. సాహిత్యం, కళలు, సంస్కృతికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా జాషువా రచించిన పద్యాన్ని మంత్రి ఆలపించారు.

తెలుగు సాహిత్యానికి విశేష సేవలందించిన షేక్ కరీముల్లా, డాక్టర్ జాలాది విజయకుమారి, విల్సన్ రావు కొమ్మవరపు, గడ్డం ఈశ్వరమ్మలకు 'కవిసామ్రాట్ గుర్రం జాషువా కవికోకిల సాహితీ పురస్కారాలు' అందజేశారు. ఒక్కొక్కరికి రూ.50 వేల నగదు ప్రోత్సాహకం, జ్ఞాపిక, ప్రశంసాపత్రాన్ని మంత్రి దుర్గేష్ అందించారు. కార్యక్రమంలో నాటక రంగ అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, సృజనాత్మక, సంస్కృతి సమితి చైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి, భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు రేగుళ్ల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# రేబిస్ నివారణ సాధ్యం

**కావలి, కంచర్ల మల్లికార్జున రావు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,** సరైన అవగాహన, సకాలంలో తీసుకునే వైద్య చికిత్సతో ప్రాణాంతకమైన 'రేబిస్' వ్యాధిని నూరు శాతం నివారించవచ్చని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మాజీ చైర్మన్ డాక్టర్ ఎ.వి. సుబ్రహ్మణ్యం స్పష్టం చేశారు. ప్రపంచ రేబిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా రెడ్ క్రాస్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఏఆర్‌వీ) క్లినిక్‌లో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ ఎ.వి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. రేబిస్ సోకిన తర్వాత ప్రాణాలు కాపాడటం అసాధ్యమని, అయితే ముందస్తు జాగ్రత్తలు, సకాలంలో వ్యాక్సినేషన్ ద్వారా ఈ వ్యాధి బారిన పడకుండా పూర్తిగా రక్షించుకోవచ్చని తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలు మూఢనమ్మకాలు, నాటు వైద్యాలను ఆశ్రయించకుండా కుక్క కాటు లేదా ఇతర జంతువులు కరిచిన వెంటనే రెడ్ క్రాస్ లేదా ప్రభుత్వ ఆసుపత్రులను సంప్రదించి చికిత్స తీసుకోవాలని పిలుపునిచ్చారు.

రెడ్ క్రాస్ అడహాక్ కమిటీ సభ్యులు యాలమూరి రంగారావు నాయుడు మాట్లాడుతూ.. కుక్క కాటుకు గురైనప్పుడు ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయకూడదని హెచ్చరించారు. గాయం కాగానే కంగారు పడకుండా తక్షణమే ప్రవహించే నీటి కింద సబ్బుతో కనీసం 15 నిమిషాల పాటు శుభ్రంగా కడగడం వల్ల వైరస్ తీవ్రత గణనీయంగా తగ్గుతుందని వివరించారు. వైద్యుల సలహా మేరకు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం యాంటీ రేబిస్ వ్యాక్సిన్ డోసులను తప్పక పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

మరో అడహాక్ కమిటీ సభ్యులు,పాదర్తి నాగరాజు చమర్తి జనార్ధన్ రాజు, మాట్లాడుతూ.. సమాజంలో మూగజీవాల పట్ల మానవతా దృక్పథంతో పాటు బాధ్యతాయుత ప్రవర్తన అవసరమని పేర్కొన్నారు. పెంపుడు జంతువులకు క్రమం తప్పకుండా యాంటీ-రేబిస్ టీకాలు వేయించాలని, వీధి కుక్కల సంతతి నియంత్రణకు మున్సిపల్ అధికారులు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో కృషి




చేయాలని కోరారు.

సేవామూర్తులకు ఘన సత్కారం:

సమాజ హితం కోసం, మూగజీవాల సంరక్షణ కోసం నిస్వార్థ సేవలందిస్తున్న పలువురిని ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ ఘనంగా సత్కరించింది.

లి నెల్లూరు నగర శివారు పడారుపల్లిలో నిరాశ్రయ, గాయపడిన కుక్కల కోసం ప్రత్యేక సంరక్షణ కేంద్రాన్ని (షెల్టర్ హోమ్)

సమర్థవంతంగా నిర్వహిస్తున్న ఉమాదేవి సేవలను కొనియాడుతూ ఆమెను శాలువాతో సత్కరించి, ప్రశంసాపత్రం అందజేశారు.

జనావాసాల్లోకి వచ్చే ప్రమాదకర విషసర్పాలు, వన్యప్రాణులను ఎంతో చాకచక్యంగా రక్షించి, ప్రజల ప్రాణాలను కాపాడుతున్న స్నేక్ క్యాచర్ చంద్రశేఖర్ ధైర్యసాహసాలను ప్రశంసిస్తూ దుశ్శాలువ కప్పి, ప్రశంసాపత్రంతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ అడహాక్ కమిటీ సభ్యులు పాదర్తి నాగరాజు, యాలమూరి రంగారావు నాయుడు, జనార్దన్ రాజు, జిల్లా శాఖ సెక్రెటరీ పి. మస్తానయ్య, ఏఆర్‌వీ క్లినిక్ వైద్య సిబ్బంది, రెడ్ క్రాస్ కార్యాలయ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పల్లె పండుగ విజయవంతానికి టీడీపీ శ్రేణులు కదలాలి






**క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 28:** గ్రామీణాభివృద్ధి, పల్లెల సమగ్ర ప్రగతే లక్ష్యంగా చేపడుతున్న పల్లె పండుగ 3.0 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. మంగళవారం నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం రామాపురంలో జరిగే కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తదితరులు హాజరవుతారని తెలిపారు. కార్యక్రమానికి ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చేలా పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కందుకూరు టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి స్థానిక నాయకులతో సమావేశమై కార్యాచరణపై చర్చించారు. పల్లె పండుగ 3.0లో భాగంగా రూ.11,085 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు సీఎం శ్రీకారం చుట్టనున్నట్లు ఉమా తెలిపారు. ఇందులో 6,500 కిలోమీటర్ల సీసీ రోడ్లు, 9,000 కిలోమీటర్ల బీటీ రోడ్లు, 22 వేల గోకులాల నిర్మాణం వంటి పనులు ఉన్నాయని పేర్కొన్నారు.

## నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా సేవలు చిరస్మరణీయం.-డాక్టర్ కుక్కమూడి ప్రసాద్



**క్రైం కౌంటర్ న్యూస్ మాచర్ల.** పల్నాడు జిల్లా, మాచర్ల పట్టణంలోని కుక్కమూడి ప్రసాద్ ఆధ్వర్యంలో దళిత ప్రజా సంఘాలతో కలసి మహాకవి గుర్రం జాషువా 131వ జయంతి సందర్భంగా సోమవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ తెలుగుజాతి కీర్తి ప్రతిష్టలను తన రచనలు,కవిత్వం ద్వారా ప్రపంచానికి చాటి చెప్పిన మహాకవి గుర్రం జాషువా అని, సమాజంలోని అంటరానితనం , అస్పృశ్యత, కులవివక్షను నిర్మూలించడానికి తన యొక్క కవిత్వాన్ని ఆయుధంగా చేసుకొని పోరాడిన సామాజిక విప్లవకారుడు మహాకవి గుర్రం జాషువా అని ఆయన సేవలను కొనియాడారు.

ఆయన అందించిన సేవలకు భారత ప్రభుత్వం కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు పద్మభూషణ్ అనేకమైనటువంటి బిరుదులను ఇవ్వటం జరిగిందని తన రచనలు కవిత్వం ద్వారా ఈ సమాజాన్ని మేల్కొల్పినటువంటి వ్యక్తి గుర్రం జాషువా అని యువత ఆయన యొక్క రచనలను కవిత్వాన్ని స్ఫూర్తిగా తీసుకొని సమ సమాజ స్థాపనకు కృషి చేయాలని ప్రసాద్ అన్నారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గురజాల అప్పారావు మాట్లాడుతూ గుర్రం జాషువా గారి జయంతి కార్యక్రమంలో పాల్గొని ఆయనకు నివాళులర్పించటం గర్వంగా ఉందని ఇలాంటి మహాకవులను ప్రతి ఒక్కరూ జ్ఞాపకం చేసుకొని సమాజంలోనే అంటరానితనం నిర్మూలన కోసం కృషి చేయాలన్నారు. బీసీ నవ చైతన్య వేదిక పల్నాడు జిల్లా అధ్యక్షులు బొడ్డుపల్లి ఈశ్వరయ్య మాట్లాడుతూ గుర్రం జాషువాను స్మరించుకోవడం సంతోషంగా ఉందని ఆయన యొక్క ఆశయాలను సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకువెళ్లాలని ఆయన అన్నారు.

## భక్తుల సౌకర్యానికి బ్యాటరీ వాహనం







**క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 28:** ఇంద్రకీలాద్రిపై భక్తుల సౌకర్యార్థం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఆధునిక బ్యాటరీ వెహికల్‌ను దేవస్థానానికి అందజేసింది. సోమవారం దేవస్థానం చైర్మన్ బి.రాధాకృష్ణ, ఈవో వి.కె.శీనా నాయక్‌లను కలిసి బ్యాంకు అధికారులు వాహనాన్ని అందించారు. భక్తుల రాకపోకలకు ఈ వాహనం ఉపయోగపడనుంది. ఇదే రోజు జగన్మాత కనకదుర్గమ్మను ఎన్టీఆర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి సత్యకుమార్ యాదవ్, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), జాయింట్ కలెక్టర్ ఇలక్కియ దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ బి.రాధాకృష్ణ, ఈవో వి.కె.శీనా నాయక్ వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వేద ఆశీర్వచనం, అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు అందజేశారు. అలాగే ఇంద్రకీలాద్రిపై కొనసాగుతున్న నిత్యాన్నదాన పథకానికి పటమట న్యూ పోస్టల్ కాలనీకి చెందిన పి.వెంకటేశ్వరరావు, సాయిలక్ష్మి దంపతులు రూ.1,00,116 విరాళం అందజేశారు.

## పరిశుభ్రతే మన బాధ్యత -స్వచ్ఛమైన నరసరావుపేటే మన లక్ష్యం.

### ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పిలుపు.

### మల్లమ్మ సెంటర్‌లో ఘనంగా 'స్వచ్ఛతా హీ సేవా -- 2026'.. ప్రజలకు స్వచ్ఛతపై విస్తృత అవగాహన.

**క్రైమ్ కౌంటర్ :నరసరావుపేట-** పరిసరాల పరిశుభ్రత అనేది కేవలం పారిశుధ్య కార్మికుల పని మాత్రమే కాదని, అది ప్రతి ఒక్కరి నైతిక, సామాజిక బాధ్యత అని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు స్పష్టం చేశారు. నరసరావుపేట పట్టణంలోని మల్లమ్మ సెంటర్‌లో 'స్వచ్ఛతా హీ సేవా -- 2026' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే చదలవాడ స్వచ్ఛత ప్రాముఖ్యతపై స్థానిక ప్రజలకు,వ్యాపారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ "పరిశుభ్రమైన వాతావరణం నుంచే ఆరోగ్యకరమైన సమాజం మొదలవుతుంది. అపరిశుభ్రత వల్ల అనేక అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున ప్రతి ఒక్కరూ తమ ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. చెత్తను రోడ్లపై, డ్రైనేజీలలో, ఎక్కడపడితే అక్కడ పారవేయకుండా నిర్దేశిత ప్రదేశాల్లో, చెత్తబుట్టల్లో మాత్రమే వేయాలి. వ్యాపారులు తమ దుకాణాల వద్ద పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలి. ప్రజా సహకారంతో 'స్వచ్ఛమైన నరసరావుపేట -- ఆరోగ్యకరమైన




నరసరావుపేట' సాధించడమే మన లక్ష్యం. ఈ లక్ష్య సాధన కోసం నియోజకవర్గవ్యాప్తంగా స్వచ్ఛతా కార్యక్రమాలను ఒక ప్రజా ఉద్యమంలా మరింత విస్తృతంగా ముందుకు తీసుకెళ్తాం. 'స్వచ్ఛతే సేవ..పరిశుభ్రతే మన బాధ్యత' అనే నినాదంతో ప్రతి పౌరుడూ ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులు, పారిశుధ్య సిబ్బంది,వార్డు ప్రజలు, వ్యాపారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యం కోసం ఎల్ఓసీ పత్రాలు అందజేత

**క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 28:** పజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనా చౌదరి లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ఓసీ)లను మంజూరు చేస్తున్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు భవానీపురంలోని పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయంలో ఎన్డీయే కూటమి నేతలు పలువురు బాధితులకు ఎల్ఓసీ పత్రాలను అందజేశారు. వించిపేటకు చెందిన ముకేష్ చాబ్రియ (39) శ్వాసకోశ, మూత్రపిండాల వ్యాధితో బాధపడుతూ వైద్య సాయం కోసం దరఖాస్తు చేసుకోగా రూ. 8 లక్షల విలువైన ఎల్ఓసీ మంజూరైంది. ఈ పత్రాన్ని బాధితుడికి అందజేశారు. కొత్తపేటకు చెందిన నాగ జీవన్ కుమార్ (35) రోడ్డు ప్రమాదంలో గాయపడటంతో వైద్య సాయం కోసం దరఖాస్తు చేసుకోగా రూ. 4.30 లక్షల విలువైన ఎల్ఓసీ మంజూరైంది. అలాగే 38వ డివిజన్‌కు చెందిన కాగిత బిందు రామలక్ష్మి (31) తన ఒకరోజు వయసున్న నవజాత శిశువుకు అత్యవసర వైద్యం అవసరం కావడంతో దరఖాస్తు చేసుకోగా రూ. 12.68 లక్షల విలువైన ఎల్ఓసీ మంజూరైంది. వైద్య సాయం కోసం దరఖాస్తు చేసుకున్న వెంటనే స్పందించి ఎల్ఓసీలను మంజూరు చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరికి బాధితుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అత్యవసర వైద్య పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ప్రభుత్వ సహాయాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:1-94 nekunampuram,pokur,Prakasam,andhrapradesh 523113Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2843. Ph:9849707349 . email:kvp6858@gmail.com.



PRGI : APTEL/25/A2844

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 293 క్రిష్ణా మంగళవారం 29- 09 - 2026 పేజిలు : 4 వెల. 2




## తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ ఎండలు ..!



**క్రైం కౌంటర్, అసోసియేట్ ఎడిటర్** గత వారం రోజులుగా కురిసిన విస్తారమైన వర్షాలతో ఉపశమనం పొందిన తెలుగు రాష్ట్రాల ప్రజలకు మళ్లీ ఎండల తీవ్రత తప్పేలా లేదు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారడంతో ఏపి, తెలంగాణలో పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి. ఈ వర్షాల కోసం ఎదురుచూస్తున్న రైతులకు కొంత ఊరటనిచ్చాయి. అయితే తాజాగా వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. రానున్న రోజుల్లో వర్షాలు తగ్గి, పగటి ఉష్ణోగ్రతలు క్రమంగా పెరిగే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు.

**ప్రారంభమైన రుతుపవనాల తిరోగమనం**

తెలుగు రాష్ట్రాల నుంచి రుతుపవనాల తిరోగమన ప్రక్రియ ప్రారంభమైనట్లు వాతావరణశాఖ అధికారి వెల్లడించారు. దీంతో ఇకపై రాష్ట్రాల్లో పొడి వాతావరణం ఎక్కువగా కనిపించే అవకాశం ఉంది. పలు ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు 34 నుంచి 35 డిగ్రీల సెల్సియస్‌కు, అంతకంటే ఎక్కువకు చేరే అవకాశం ఉంది. ఉదయం వేళల్లో వాతావరణం కొంత చల్లగా ఉన్నప్పటికీ, మధ్యాహ్నం సమయంలో ఎండ తీవ్రత, ఉక్కపోత పెరగవచ్చని చెబుతున్నారు.

**కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు .....**

రుతుపవనాల తిరోగమనం ప్రారంభమైనప్పటికీ అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. సెప్టెంబర్ 29న కర్నాటక సరిహద్దుకు ఆనుకుని ఉన్న దక్షిణ తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో స్వల్ప వర్షాలు పడే అవకాశముంది. గాలుల దిశలో వస్తున్న మార్పుల కారణంగా ఆగ్నేయ తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ సరిహద్దు జిల్లాల్లోనూ అక్కడక్కడ చిన్నపాటి వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి. మిగిలిన ప్రాంతాల్లో ప్రధానంగా పొడి వాతావరణమే కొనసాగనుంది.

**ఈశాన్య రుతుపవనాలపై ఆశలు**

ప్రస్తుతం ఏపి, తెలంగాణలో వాతావరణం క్రమంగా పొడిగా మారుతోంది. తగినంత తేమతో కూడిన ఈశాన్య రుతుపవనాలు రాష్ట్రాల వైపు ప్రవేశించే వరకు భారీ వర్షాలకు అవకాశాలు తక్కువగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. అక్టోబర్‌లో ఏర్పడే కొత్త రుతుపవనాల కదలికలను బట్టి వర్షాలపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు పెరుగుతున్న ఎండలు, ఉక్కపోతను దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ నిపుణులు సూచిస్తున్నారు.

## రాహుల్ గాంధీ ఓటు చోరీ ఆరోపణలపై మంత్రి సత్యకుమార్ ఫైర్..



**విజయవాడ, క్రైం కౌంటర్, అసోసియేట్ ఎడిటర్ (జి.రమేష్)** దేశంలో ఓటు చోరీ పేరుతో కాంగ్రెస్, కొత్తగా పుట్టుకొచ్చిన మరికొన్ని పార్టీలు అసత్య ప్రచారాలు చేస్తున్నాయని ఏపీ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. రాహుల్ గాంధీ నాయకుడిగా చూపించుకోవడంలో ప్రజల ముందు విఫలమయ్యారని, తన అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ఓటమి నిరాశతో అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, అబద్ధాలతో రాజకీయంగా ఎదగాలని కుట్రలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని చేసినా ప్రజల అభిమానం పొందడంలో విఫలం కావడం రాహుల్ గాంధీకి అలవాటేనని ఎద్దేవా చేశారు. ఎన్నికలకు ముందు కూడా స్కామ్‌లు అంటూ రాహుల్ గాంధీ హడావుడి చేశారని, ప్రజలు వారి మాటలు నమ్మకుండా బుద్ధి చెప్పారని వ్యాఖ్యానించారు. ఆ తర్వాత తమ మాటలను

02

## మచిలీపట్నం పోర్టులో జీఎస్ఎల్ షిప్‌యార్డు

### - స్థానిక యువతకు భారీగా ఉద్యోగాలు



**క్రైం కౌంటర్, అసోసియేట్ ఎడిటర్ (జి.రమేష్)** కృష్ణా జిల్లా మచిలీపట్నం పోర్టులో నౌకల నిర్మాణం, మరమ్మతుల కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్న గోవా షిప్‌యార్డు లిమిటెడ్ (జీఎస్ఎల్) స్థానికంగా మానవ వనరులను సిద్ధం చేసుకునే పనిపై దృష్టి సారించింది.ప్రాజెక్టుకు అవసరమైన సిబ్బందిలో సాధ్యమైనంత ఎక్కువ మందిని స్థానికంగానే నియమించుకోవాలని సంస్థ నిర్ణయించింది.ఇందులో భాగంగా విద్యార్థులకు ముందుగానే నైపుణ్య శిక్షణ అందించేందుకు చర్యలు చేపడుతోంది.ఈ మేరకు ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల పరిధిలోని ఐటీఐలతో జీఎస్ఎల్ అనుసంధానం కానుంది.విజయవాడలోని ఐటీఐని హబ్‌గా, గుడివాడతో పాటు మరో ఐటీఐని స్పోక్ సెంటర్లుగా అభివృద్ధి చేయాలని ప్రతిపాదించింది.హబ్ ఏర్పాటుకు ఐదేళ్లలో రూ.80 కోట్లు, స్పోక్ సెంటర్లకు రూ.40 కోట్ల చొప్పున ఖర్చు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసింది.

**మూడు వేల మందికి ప్రత్యక్ష ఉపాధి**

ఈ ఐటీఐల్లో ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులను కూడా నౌకా నిర్మాణ రంగానికి అవసరమైన నైపుణ్యాలతో తీర్చిదిద్దనుంది.జీఎస్ఎల్ అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక పాఠ్యాంశాలను రూపొందించడంతో పాటు ఆధునిక ప్రయోగశాలలను ఏర్పాటు చేయనుంది.ఈ శిక్షణ ప్రాజెక్టుకు యాంకర్ పరిశ్రమగా జీఎస్ఎల్ వ్యవహరించనుంది. ఈ అంశంపై ఐటీఐలతో సంస్థ త్వరలో ఒప్పందం చేసుకోనున్నట్లు ఉన్నతాధికారి ఒకరు తెలిపారు.మచిలీపట్నంలో ఏర్పాటు చేయనున్న షిప్ బిల్డింగ్ కేంద్రం ద్వారా ప్రత్యక్షంగా 3 వేల మందికి, పరోక్షంగా మరో 5 వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని జీఎస్ఎల్ తెలిపింది.రాష్ట్రంలోని యువతకు పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యాల్లో ఒకటిగా సంస్థ పేర్కొంది.

**మొదటి దశ పూర్తయ్యే నాటికి**

ప్రాజెక్టు మొదటి దశ పూర్తయ్యే సమయానికి అవసరమైన మానవ వనరులు సిద్ధంగా ఉండేలా జీఎస్ఎల్ ప్రణాళిక రూపొందించింది.రాబోయే రెండేళ్లలోనే శిక్షణ పొందిన సిబ్బందిని అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తోంది.ఈ శిక్షణకు అయ్యే వ్యయంలో 50 శాతాన్ని పీఎం సేతు పథకం కింద, 33 శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించనుండగా.. మిగిలిన 17 శాతం మొత్తాన్ని జీఎస్ఎల్ భరించేందుకు అంగీకరించింది.

**మూడేళ్లలో రూ.1.5 లక్షల కోట్ల వర్క్ ఆర్డర్లు..!**

రక్షణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ప్రభుత్వ రంగ సంస్థ అయిన

02

## ఊళ్లంటివి.. నీళ్లంటివి

### - పేదల కాలనీల్లో మెరకపేరిట రూ.కోట్లు మేశారు

### - వర్షాకాలంలో నివాసితుల ఇక్కట్లు

**మచిలీపట్నం, క్రైం కౌంటర్, అసోసియేట్ ఎడిటర్ (జి.రమేష్)**కాలనీలు కాదు ఊళ్లకు ఊళ్లే నిర్మించాం అంటూ వైకాపా హయాంలో అప్పటి పాలకులు ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చారు. అయితే ఊరు కాదుకదా మెరక పేరుతో అక్రమంగా రూ.కోట్లు ఊడ్చేశారు. ఫలితంగా చిన్నపాటి వర్షం పడినా కాలనీలన్నీ చెరువుల్లా మారుతున్నాయి.

**వర్షం పడితే చెరువులే**

నగరంలోని 50 డివిజన్ల పరిధిలో వివిధ ప్రాంతాలకు చెందిన 18,863 మందికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయగా.. వాటిలో కరగ్రహారం లేఅవుట్ పరిధిలోనే 15,998 మందికి స్థలాలు కేటాయించారు. ఇక్కడ మెరక పనులు చేపడుతున్నామని ప్రభుత్వ భూములు, ఖాళీస్థలాల్లో మట్టిని తవ్వి కాలనీకి తరలించారు. అయితే మట్టిని కొనుగోలు చేసినట్లు నమోదు చేసి రూ.కోట్లు దండుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఫలితంగా వర్షం పడినప్పుడు నీరు నిలుస్తుండటంతో వందల మంది తమకు కేటాయించిన స్థలాలను ఖాళీగా వదిలేశారు. ఇల్లు కట్టుకున్నవారు ఇబ్బందులు పడుతూ జీవనం సాగిస్తున్నారు.

**ఇష్టారాజ్యంగా**

అయితే మెరక పనులు చేపట్టే బాధ్యతలను అప్పటి ప్రజాప్రతినిధుల అనుచరులకు కేటాయించడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరించారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోనూ పూర్తిగా మెరక చేయించకుండా అధికారులపై ఒత్తిడి తెచ్చి రికార్డుల్లో పని అయినట్లు నమోదు చేయించు కున్నారని అప్పట్లో వివిధ పక్షాల నాయకులు బహిరంగంగానే విమర్శలు చేశారు. ఇప్పటికైనా సమస్యలు తీర్చాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

**అన్ని చోట్లా అంతే**

వైకాపా హయాంలో జగనన్న కాలనీల పేరిట మచిలీపట్నం నియోజకవర్గంలో 73, గుడివాడ 84, పెడన 116, పామర్రు 155, అవనిగడ్డ 121, గన్నవరం 97, పెనమలూరు నియోజకవర్గంలో 53 చొప్పున మొత్తం జిల్లా వ్యాప్తంగా 699 లేఅవుట్లు కేటాయించారు. ప్రస్తుతం ఎక్కడ చూసినా అవి అధ్వానంగానే దర్శనమిస్తున్నాయి. ఒక్కో లేఅవుట్‌లో అక్కడ పరిస్థితులకు అనుగుణంగా కనీసం మూడు అడుగుల నుంచి ఆరు అడుగుల వరకు మెరక చేయించాల్సి ఉంది. కానీ ఎక్కడా ఆ చర్యలు చేపట్టిన దాఖలాలు లేవు. ఈ కాలనీల్లో తొలుత డ్వామా ఆధ్వర్యంలో 354 లేఅవుట్లలో రూ.117.52 కోట్లతో మెరక పనులు చేపట్టారు. రెండోవిడత మరిన్ని లేఅవుట్లలో మెరక చేశారు. ఇలా మొత్తం డ్వామా పరిధిలోనే రూ.173 కోట్ల వరకు వెచ్చించారు. ఆ తర్వాత పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో మెరకతో పాటు ఇతర వసతుల కల్పనకు చర్యలు తీసుకున్నారు. ఈ శాఖ ద్వారా కూడా దాదాపు రూ.50 కోట్ల వరకు ఖర్చు పెట్టినట్లు తెలుస్తోంది.



## లోకల్ రిజర్వేషన్‌పై సుప్రీంకోర్టు స్పష్టత




**క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 28:** తెలంగాణలో లోకల్ రిజర్వేషన్‌కు సంబంధించి సుప్రీంకోర్టు మరోసారి స్పష్టతనిచ్చింది. తెలంగాణ లోకల్ రిజర్వేషన్‌కు నాలుగేళ్ల రూల్ తప్పనిసరి అని అత్యున్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారమే స్థానిక రిజర్వేషన్లు అమలు చేయాల్సిందే అని పేర్కొంది. గతంలో జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ఇచ్చిన తీర్పును ఈరోజు సుప్రీంకోర్టు పునరుద్ఘాటించింది. తెలంగాణ లోకల్ రిజర్వేషన్‌కు నాలుగేళ్ల విద్యాభ్యాసం తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ అంకిత వేసిన పిటిషన్‌ను ధర్మాసనం డిస్మిస్ చేసింది.ఈ నిబంధన ఏకపక్షంగా ఉందన్న వాదనను జస్టిస్ పీఎస్ నరసింహ ధర్మాసనం కొట్టివేసింది. ఎంబీబీఎస్ అర్హత పరీక్షకు ముందు వరుసగా నాలుగేళ్లు తెలంగాణలో విద్యాభ్యాసం చేసిన విద్యార్థులకే స్థానిక రిజర్వేషన్ వర్తిస్తుందని స్పష్టం చేసింది. తెలంగాణ ప్రభుత్వం గతంలో విడుదల చేసిన జీవోను సుప్రీం ధర్మాసనం మరోమారు సమర్థించింది.

## రాహుల్ గాంధీ ఓటు చోరీ ఆరోపణలపై మంత్రి సత్యకుమార్ ఫైర్..

వెనక్కి తీసుకుని ప్రజలకు, ప్రధాని నరేంద్ర మోదీకి క్షమాపణ చెప్పారని పేర్కొన్నారు. అబద్ధాలు, అసత్యాలను ప్రోత్సహించే రాహుల్ గాంధీ టీమ్‌లు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌పైనా నిందలు వేసి, ఆ తర్వాత క్షమాపణ చెప్పారని గుర్తు చేశారు. నెలలో రెండు సార్లు విదేశాలకు వెళ్తున్న రాహుల్ ఎవరినో కలిసి వస్తున్నారంటూ ప్రశ్నలు లేవనెత్తారు. దేశ భద్రత మీద కూడా ఆయన అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని, ఎన్ని డ్రామాలు ఆడినా రాహుల్ గాంధీని ప్రజలు విశ్వసించడం లేదన్నారు. ఆడలేక మద్దెల ఓడ అన్నట్లుగా సాకులు చెబుతున్నారని, వేల కోట్లు దోచుకుని, ప్రజలతో ఛీ కొట్టించుకున్నా వారిలో మార్పు రాలేదని మండిపడ్డారు.

కొత్తగా ఇప్పుడు ఓటు చోరీ అంటూ సర్ ప్రక్రియపై రాహుల్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి నిప్పులు చెరిగారు. ఈ ప్రక్రియ కొత్తగా చేస్తున్న విధానం కాదని, బీఎల్‌ఏలు వచ్చి వివరాలు ఓపెన్‌గా రాసుకుంటారని తెలిపారు. ప్రజల ముందు వాటిని ఉంచి అభ్యంతరాలు కూడా చెప్పుకునే అవకాశం ఇస్తారన్నారు. ఓట్ల తొలగింపు అంత ఈజీ ప్రక్రియ కాదని, ప్రజలను తప్పుదోవ పట్టించేలా కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. పోలింగ్ రోజున అన్ని పార్టీల ఏజెంట్లు ఉంటారని, వెబ్‌క్యాస్టింగ్ ఉంటుందని పేర్కొన్నారు. ఆధారాలు చూపకుండా ఓటు చోరీ అంటే ఎలా కుదురుతుందంటూ మంత్రి ప్రశ్నించారు. 13 కోట్ల మంది ఓట్లు తొలగించాలని జాబితా సిద్ధం చేశారని, ముసాయిదా విడుదల చేయగా అభ్యంతరాలు చెప్పాలన్నారు. రెండున్నర కోట్ల మంది చనిపోయారని, 3 కోట్ల మంది అడ్రస్ లేదని మంత్రి తెలిపారు. అలాగే, ఆరున్నర కోట్ల మంది ఒక చోటు నుంచి మరొక చోటుకు వెళ్లారని, కోటి మంది డూప్లికేట్ ఓటర్లు ఉన్నారని ఆయన వివరించారు.

అన్నీ పరిశీలించి వాస్తవాలు తెలుసుకుని ఎవరైనా మాట్లాడాలని మంత్రి సత్యకుమార్ హితవు పలికారు. ఏ రాజకీయ పార్టీకైనా అభ్యంతరం ఉంటే ఫామ్-7 ద్వారా తెలియజేయవచ్చని, 13 కోట్ల మంది ఓట్లు తీసేశారని మాత్రమే వాళ్లు ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.

## మచిలీపట్నం పోర్టులో జీఎస్ఎల్ షిప్‌యార్డు

జీఎస్ఎల్ భారత నౌకాదళం, భారత కోస్ట్‌గార్డ్, విదేశీ సంస్థల కోసం అత్యాధునిక సాంకేతికతతో కూడిన యుద్ధ నౌకల రూపకల్పన, నిర్మాణంలో కీలకంగా ఉంది.గోవాలోని వాస్కో-డ-గామాలో ఉన్న ప్రధాన షిప్‌యార్డు ద్వారా ప్రస్తుతం సుమారు రూ.16 వేల కోట్ల విలువైన ఆర్డర్లను సంస్థ పొందింది.మరో రూ.18 వేల కోట్ల విలువైన ఆర్డర్లు పైప్‌లైన్‌లో ఉన్నాయి.రాబోయే మూడేళ్లలో రూ.1.5 లక్షల కోట్ల విలువైన వర్క్ ఆర్డర్లు వచ్చే అవకాశం ఉందని జీఎస్ఎల్ ప్రభుత్వానికి సమర్పించిన ప్రతిపాదనల్లో పేర్కొంది.పరిశోధన, అభివృద్ధి కార్యకలాపాలతో పాటు ఆధునిక రక్షణ, వాణిజ్య నౌకల నిర్మాణాన్ని సంస్థ చేపడుతోంది.

**ఏపీకి మరింత బలోపేతం కానున్న నౌకా నిర్మాణ రంగం**

వార్‌షిప్‌లు, పెట్రోలింగ్ వెసల్స్, ఫాస్ట్ ఇంటర్‌సెప్టర్ బోట్లు, నేవల్ ఆగ్జిలరీ వెసల్స్, వాణిజ్య నౌకల నిర్మాణంతో పాటు నౌకల మరమ్మతు సేవలను కూడా జీఎస్ఎల్ అందిస్తోంది. దేశంలోని ప్రముఖ రక్షణ నౌకా నిర్మాణ సంస్థల్లో ఒకటైన జీఎస్ఎల్ ప్రాజెక్టు మచిలీపట్నంలో ఏర్పాటైతే ఆంధ్రప్రదేశ్‌లో నౌకా నిర్మాణం, సముద్ర ఆధారిత తయారీ రంగాలకు మరింత ఊతం లభించే అవకాశం ఉంది.దీనివల్ల సంబంధిత పరిశ్రమలకు, సరఫరా వ్యవస్థ (సప్లై చైన్) అభివృద్ధికి కూడా అవకాశాలు ఏర్పడనున్నాయి.

**ఐదేళ్లలో దశలవారీగా ప్రాజెక్టు**

కృష్ణా జిల్లాలో ప్రతిపాదించిన షిప్‌యార్డు ప్రాజెక్టును ఐదేళ్లలో దశలవారీగా పూర్తి చేయాలని జీఎస్ఎల్ లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా తొలి దశలో రూ.2,100 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు సంస్థ ప్రణాళిక రూపొందించింది.

## ఆర్టీసీ ఎన్నికల్లో 'ఎంప్లాయీస్'దే విజయం

**క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 28:** ఎవరెన్ని అనైతిక ప్రయత్నాలు చేసినా తెలంగాణ ఆర్టీసీ యూనియన్ గుర్తింపు ఎన్నికల్లో.. కార్మిక వర్గం సంక్షేమానికి కట్టుబడి ఉన్న ఏఐటీయూసీ గెలవడం ఖాయమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.బాబు, ఈదురు వెంకన్నలతో కలిసి ఆదివారం సీపీఐ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. అధికార కాంగ్రెస్ పార్టీ తన అనుబంధ ఐఎన్‌టీయూసీని పక్కనబెట్టి.. ఇప్పటికిప్పుడు 'టీడబ్ల్యూయూ'ను తన అధికార సంఘంగా పేరు పెట్టి.. ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్‌ను ఓడించేందుకు ప్రయత్నించడం అధర్మమన్నారు.సీపీఐ మద్దతున్న ఎంప్లాయీస్ యూనియన్‌ను ఓడించడానికి అధికార కాంగ్రెస్ పార్టీ తనది కానీ యూనియన్‌కు మద్దతునిస్తోందని చెప్పారు. ఎన్నికల్లో ఏ యూనియన్ అయినా పోటీ చేయొచ్చునని.. కానీ సొంత సంఘాన్ని పక్కన బెట్టి.. సంస్థ పరిరక్షణకు పాటుపడిన ఏఐటీయూసీ అనుబంధ ఎంప్లాయీస్ యూనియన్‌ను ఓడించాలనకోవడం ఆత్మహత్యా సాదృశ్యమని పేర్కొన్నారు. ఇందుకోసం ఇటు బీఆర్ఎస్.. అటు బీజేపీతో ఉన్న టీడబ్ల్యూయూ నాయకులను అక్కున చేర్చుకోవడం వారిష్టమైనా.. దాని వెనుక రాజకీయ కుట్ర ఉండకూడదని పేర్కొన్నారు. ఆర్టీసీ పుట్టుక నుంచి కార్మికోద్యమంతో ఏఐటీయూసీకి పేగుబంధం ఉందన్నారు. ఈ ఎన్నికల్లో ఎంప్లాయీస్ యూనియన్‌కే ఆర్టీసీ కార్మికులు పట్టం కడతారని ధీమా వ్యక్తం చేశారు.



# జాషువా ఆశయాల సాధనకు కృషి చేయాలి

**సమానత్వం, మానవ హక్కుల కోసం కలంతో పోరాడిన మహాకవి గుర్రం జాషువా**

**విజయవాడలో ఘనంగా 131వ జయంతి వేడుకలు.. నలుగురు సాహితీవేత్తలకు జాషువా పురస్కారాలు**

## -మంత్రి కందుల దుర్గేష్



**ఏపీ,విజయవాడ, సెప్టెంబర్ 28(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** సామాజిక అసమానతలపై కలంతో పోరాడి, అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి తన సాహిత్యం ద్వారా స్వరం అందించిన మహోన్నత వ్యక్తి మహాకవి గుర్రం జాషువా అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. విజయవాడ కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య కళా వేదికలో జాషువా 131వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.

రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి దుర్గేష్.. జాషువా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తెలుగు సాహిత్య వికాసం, పరిరక్షణకు విశేష కృషి చేసిన షేక్ కరీముల్లా, డాక్టర్ జాలాది విజయకుమారి, విల్సన్ రావు కొమ్మవరపు, గడ్డం ఈశ్వరమ్మలకు 'కవిసామ్రాట్ గుర్రం జాషువా కవికోకిల సాహితీ పురస్కారాలు' అందజేశారు. ఒక్కొక్కరికి రూ.50 వేల నగదు ప్రోత్సాహకం, జ్ఞాపిక, ప్రశంసాపత్రాన్ని అందించి సత్కరించారు.

ఈ సందర్భంగా మంత్రి మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. నాటి కాలంలోనే మానవ హక్కులు, సమానత్వం కోసం జాషువా తన రచనల ద్వారా సమాజాన్ని చైతన్యవంతం చేశారని పేర్కొన్నారు. అంటరానితనం, సామాజిక వివక్షకు వ్యతిరేకంగా అక్షరాన్ని ఆయుధంగా మలచుకున్న మహాకవి జాషువా సాహిత్యం నేటికీ సమాజాన్ని ఆలోచింపజేస్తోందన్నారు. ఆయన ఆశయాల స్ఫూర్తితో సమసమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జాషువా రచించిన పద్యాన్ని మంత్రి ఆలపించారు. నాటక రంగ అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ.. సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో పద్యాలను రచించిన మహాకవి జాషువా అని కొనియాడారు. సృజనాత్మక, సంస్కృతి సమితి చైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి మాట్లాడుతూ.. జాషువా కవిత్వం సమాజంలోని వివక్షపై ప్రశ్నిస్తూ మార్పును కోరుతుందని అన్నారు. కార్యక్రమంలో భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు రేగుళ్ల మల్లికార్జునరావు, పలువురు సాహితీవేత్తలు, కళాకారులు, సాహితీ ప్రియులు పాల్గొన్నారు.

# గ్రేస్ మినిస్ట్రీస్ నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం

**పేదలకు ఉచిత వైద్య పరీక్షలు, మందుల పంపిణీ**

**ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించిన గ్రేస్ మినిస్ట్రీస్**





**ఎన్టీఆర్ జిల్లా,ఇబ్రహీంపట్నం మండలం,సెప్టెంబర్ 28(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** గ్రేస్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో కేతనకొండ గ్రామంలో సోమవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలోని పేదలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కంటి సమస్యలు, రక్తపోటు, మధుమేహం తదితర సమస్యలతో బాధపడుతున్న వారికి ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు.గ్రేస్ మినిస్ట్రీస్ డైరెక్టర్ మోగులూరి ఎలీషా మాట్లాడుతూ పేదలకు వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆరోగ్య పరిరక్షణతో పాటు పరిసరాల పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని సూచించారు. నిస్సహాయ స్థితిలో ఉన్న వారిని శిబిరానికి తీసుకొచ్చి వైద్య పరీక్షలు చేయించడంతో పాటు ఉచిత మందులు, భోజనం అందించారు.అమెరికా నుంచి వచ్చిన లిండ్సే, అలెగ్జాండ్రా సేవా కార్యక్రమాల్లో పాల్గొని రోగులకు సహాయ సహకారాలు అందించారు. కార్యక్రమంలో సెక్రటరీ సుమలత, వైద్యులు దుర్గాప్రసాద్, హరీషా, ప్రభుకుమార్, రమ్య, చంటి, ప్రశాంతితో పాటు గ్రేస్ మినిస్ట్రీస్ ప్రతినిధులు యోహాను, పాల్, అనిల్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి పీజీఆర్ఎస్‌కు 200 అర్జీలు

**-అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యను పరిష్కరించండి**

**-అధికారులకు సూచించిన జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ**




**ఏపీ,విజయవాడ, సెప్టెంబర్ 28(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** జిల్లాస్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్)లో ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీని అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి, నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి పీజీఆర్ఎస్‌లో జేసీ ఇలక్కియ.. అధికారులతో కలిసి ప్రజల నుంచి 200 అర్జీలు స్వీకరించారు. రెవెన్యూకు సంబంధించి 67, పోలీసు శాఖకు 29, ఎంఏయూడీకు 22, సహకార శాఖకు 17, విద్యకు ఏడు, డీఆర్‌డీఏకు 7, పంచాయతీరాజ్ శాఖకు 6, వైద్య ఆరోగ్య శాఖకు 6, కాలుష్య నియంత్రణ మండలికి 5 అర్జీలు వచ్చాయి. ఇంటర్మీడియెట్ విద్య, ఉపాధికల్పనకు నాలుగు చొప్పున, విభిన్న ప్రతిభావంతులు, గ్రామీణ నీటి సరఫరా శాఖలకు మూడు చొప్పున, ఎస్‌జీఎస్‌డబ్ల్యూ, గృహ నిర్మాణం, మహిళా శిశు సంక్షేమం శాఖలకు రెండు చొప్పున అర్జీలు అందాయి. విద్యుత్, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్, వ్యవసాయం, బీసీ సంక్షేమం, దేవాదాయ, బ్యాంకింగ్ సేవలు, మెప్మా, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, పౌర సరఫరాలు, ఇరిగేషన్, సాంకేతికవిద్య, జాతీయ రహదారులు, ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్‌లకు ఒక్కో అర్జీ వచ్చాయి. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్‌కు వచ్చే ప్రతి అర్జీ వెనుక ఒక సమస్యతో పాటు ప్రజల ఆశ, నమ్మకం ఉంటుందని పేర్కొన్నారు. అర్జీదారులతో అవసరమైన సందర్భాల్లో నేరుగా మాట్లాడి సమస్య స్వరూపాన్ని తెలుసుకోవాలని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న అర్జీలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, పరిష్కారంలో జాప్యం జరిగితే అందుకు గల కారణాలను పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పారదర్శకత, జవాబుదారీతనం పాటిస్తూ ప్రభుత్వంపై ప్రజలకు మరింత నమ్మకం కలిగేలా అధికారులు పనిచేయాలని జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి జి.జ్యోతి, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# పాముకాటుకు ఆరు నెలల పసికందు బలి

**క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 28:** పాముకాటుకు గురై ఆరు నెలల బాబు మృతి చెందాడు. ఈ విషాద సంఘటన ములుగు జిల్లా తాడ్వాయి మండలం వెంగళాపూర్ గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఈక తిరుపతి, స్వప్న దంపతులు తమ పాత ఇల్లు తొలగించి, అదే స్థలంలో కొత్త ఇల్లు నిర్మించుకుంటున్నారు. అందువల్ల వారు తాత్కాలికంగా పక్కనే ఒక చిన్న పాక వేసుకుని నివాసముంటున్నారు.

# బీసీ సంక్షేమానికి ప్రాధాన్యం

## రూ. 60 కోట్లతో 50 వేల మందికి కాటమయ్య రక్షణ కవచాలు
## రూ. 450 కోట్లతో 1.30 లక్షల మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు జమ
## నవంబర్ నుంచి 'రాజీవ్ యువ వికాసం' ప్రారంభం
## ఓవర్సీస్ స్కాలర్‌షిప్ దరఖాస్తుల గడువు అక్టోబర్ 15 వరకు పెంపు

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి హైదరాబాద్:–**రాష్ట్రంలో బీసీ సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సోమవారం ప్రజాభవన్‌లో బీసీ సంక్షేమ శాఖపై నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సమావేశంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ బాలామాయదేవి, ఎంజేపీ సెక్రటరీ సైదులు, బీసీ సంక్షేమ శాఖ అధికారులు మల్లయ్య బట్టు, అలోక్ కుమార్, పద్మ, ఇందిరా, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సిఎం మాట్లాడుతూ.. ప్రీ–మెట్రిక్, పోస్ట్–మెట్రిక్ స్కాలర్‌షిప్ నిధులను నేరుగా బిసి, ఈబిసి, ఎస్సి, ఎస్టీ, మైనార్టీ విద్యార్థుల బ్యాంక్ ఖాతాల్లోకే డి బి టి పద్ధతి ద్వారా జమ చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం వెల్లడించారు. ఈ నూతన విధానం ద్వారా ఇప్పటి వరకు బిసి సంక్షేమ శాఖ పరిధిలోని బిసి, ఈబిసికి చెందిన 1.30 లక్షల మంది విద్యార్థులకు ?450 కోట్ల నిధులను నేరుగా వారి ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. అలాగే హాస్టల్ విద్యార్థుల డైట్, కాస్మోటిక్ ఛార్జీలను సైతం ఏ నెలకు ఆ నెల ఖచ్చితంగా విద్యార్థుల ఖాతాల్లోనే జమ చేయాలని అధికారులను ఆదేశించారు.

**60 కోట్లతో 'కాటమయ్య రక్షణ కవచాలు'**

గీత కార్మికుల సంక్షేమానికి ఉద్దేశించిన 'కాటమయ్య రక్షణ కవచాలు' పథకం కింద ఇప్పటివరకు 50 వేల మందికి కిట్స్ మంజూరు కాగా, ఇప్పటికే 40 వేల కిట్లను అందించినట్లు వివరించారు. ప్రస్తుతం శిక్షణ పొందుతున్న మరో 10 వేల మందికి కూడా శిక్షణ పూర్తయ్యాక కాటమయ్య రక్షణ కవచం కిట్లు పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఈ పథకం కోసం మొత్తం ?60 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు.

**నవంబర్‌లో 'రాజీవ్ యువ వికాసం'**

రాష్ట్రంలోని బీసీ నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి, ఉన్నతి కల్పించే లక్ష్యంతో రూపొందించిన 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని నవంబర్ నుంచి ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఈ పథకానికి సంబంధించి స్వీకరించిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ల సమక్షంలో పారదర్శకంగా పరిశీలించి అర్హులైన వారిని లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని అధికారులను సూచించారు. ఎంజేపీ (మహాత్మా జ్యోతిబా పూలే) గురుకులాల్లో ఉన్న పెండింగ్ బిల్లులను త్వరలోనే క్లియర్ చేస్తామని డిప్యూటీ సీఎం హామీ ఇచ్చారు. గురుకుల విద్యాలయాలకు స్వంత భవనాలు మంజూరు చేయాలని ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేయగా, ఆ అంశాన్ని పరిశీలిస్తామని భట్టి విక్రమార్క తెలిపారు. ఈ ఏడాది ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం కింద మొదటి, రెండవ విడతల (ఇన్‌స్టాల్‌మెంట్స్) రూపంలో 180 మంది విద్యార్థులకు ?18 కోట్ల 40 లక్షల నిధులను విడుదల చేశామని చెప్పారు. అర్హులైన విద్యార్థులందరికీ అవకాశం కల్పించేందుకు ఓవర్సీస్ స్కాలర్‌షిప్ దరఖాస్తు గడువును అక్టోబర్ 15 వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా, బీసీ కుల సంఘాల ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి కూడా త్వరలోనే నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు.

# వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక సమీక్ష సమావేశంలో పాల్గొన్న...ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ..





**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి వనపర్తి:–**సోమవారం వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి . జూపల్లి కృష్ణారావు సమక్షంలో నిర్వహించిన ప్రత్యేక సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించిన ఇందిరమ్మ ఇళ్లు, భూభారతి తదితర ముఖ్యమైన అంశాలపై నాగర్‌కర్నూల్, వనపర్తి, మహబూబ్‌నగర్, జోగులాంబ గద్వాల జిల్లాల గౌరవ ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు మరియు సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయా జిల్లాల్లో ఇందిరమ్మ ఇళ్ల అమలు, భూభారతి కార్యక్రమం పురోగతి, ప్రజలకు అందుతున్న సేవలు, ఎదురవుతున్న సమస్యలు తదితర అంశాలపై సమీక్షించి, ప్రజలకు ప్రభుత్వ పథకాలు మరింత సమర్థవంతంగా అందేలా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

ఈ సమావేశంలో ఆయా జిల్లాల ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, ఉన్నతాధికారులు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోళ్లకు పకడ్బందీ చర్యలు

## ఎంఎస్‌పీతో రైతుల నుంచి కొనుగోళ్లు సజావుగా చేపట్టాలి: అదనపు కలెక్టర్ సంగీత




**క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 28:** జిల్లాలో వానాకాలం 2026--27 సీజన్ పత్తి కొనుగోళ్లను రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సంగీత ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో అధికారులు, జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలో ఈ సీజన్‌లో 3,57,246 ఎకరాల్లో పత్తి సాగు కాగా, సుమారు 3,16,520 మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అంచనా వేసిందన్నారు. పత్తి కనీస మద్దతు ధర క్వింటాల్‌కు రూ.8,667గా నిర్ణయించబడిందని, రైతుల నుంచి ఎంఎస్‌పీతో పత్తి కొనుగోలులో సీసీఐ కీలకంగా వ్యవహరిస్తుందని తెలిపారు. అక్టోబర్ 1 నుంచి కొనుగోళ్లు ప్రారంభించేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, అధీకృత జిన్నింగ్ మిల్లులను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో వేబ్రిడ్జ్‌లు, సీసీ కెమెరాలు, వేలిముద్ర స్కానర్లు, ఇంటర్నెట్, అగ్నిమాపక పరికరాలు ఏర్పాటు చేసి తూకాల్లో ఎలాంటి తేడాలు లేకుండా చూడాలని ఆదేశించారు. రైతులు కాపాస్ కిసాన్ యాప్‌లో నమోదు చేసుకుని స్లాట్ బుకింగ్ చేసుకునేలా, పత్తి నాణ్యత, తేమ శాతం తదితర అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో సదాశివపేట, రైకోడ్, నారాయణఖేడ్, జోగిపేట, వట్‌పల్లి, జహీరాబాద్‌లలో ఆరు కాటన్ ఏఎంసీలు ఉండగా, ఈ సీజన్‌లో 23 జిన్నింగ్ మిల్లులను ప్రతిపాదించినట్లు జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి శ్రీకాంత్ తెలిపారు. రైతుల సాగు, ఉత్పత్తి వివరాలను సెప్టెంబర్ 30లోగా కాపాస్ కిసాన్ యాప్‌లో నమోదు చేయాలని, ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమం ద్వారా స్లాట్ బుకింగ్, కొనుగోలు కేంద్రాల వివరాలను రైతులకు తెలియజేయాలని సూచించారు. పత్తి కొనుగోళ్లు సజావుగా జరిగేలా సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ సంగీత ఆదేశించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు, జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ... తర్నికల్ తాండ గ్రామ పెద్దలు..



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి:–** కల్వకుర్తి నియోజకవర్గం, కల్వకుర్తి మండలం, తర్నికల్ తండ గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్,మాజీ సర్పంచ్,గ్రామ పెద్దలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సోమవారం రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్న ని మర్యాదపూర్వకంగా కలిసి వారి గ్రామంలో నిర్మిస్తున్న దేవాలయానికి సహకరించాలని కోరారు తప్పకుండా సహకరిస్తారని గ్రామ ప్రజలకు తెలియజేయడం జరిగింది.

# జిల్లా ఉత్తమ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం



**క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 28:** చిట్యాల మండలం తాళ్లవెల్లంల ఎంపీయూపీఎస్ పాఠశాలలో జిల్లా ఉత్తమ అవార్డుకు ఎంపికైన ఉపాధ్యాయుడు శ్రీ ఉంగరాల కిరణ్‌కుమార్‌కు పాఠశాల తరఫున ఘనంగా సన్మానం చేశారు. విద్యారంగంలో ఆయన అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తించి జిల్లా స్థాయిలో ఉత్తమ అవార్డుకు ఎంపిక కావడం పట్ల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు. ప్రతిష్ఠాత్మక అవార్డుకు కిరణ్‌కుమార్ పూర్తిగా అర్హులని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలుకరాజు ఆంజనేయులు, గ్రామ సర్పంచ్ జోగు సురేష్, ఏఏపీసీ చైర్మన్ నక్క స్వప్నశేఖర్, ఉపాధ్యాయులు ఎండీ ఆయుబ్ పాషా, ఎం. శ్రీనివాసులు, ఎం. లింగారెడ్డి, కే. కాటమయ్య, ఎ. మౌనిక, జి. శివాని తదితరులు పాల్గొని కిరణ్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీత ఉంగరాల కిరణ్‌కుమార్ మాట్లాడుతూ తనను సన్మానించిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఐపీఎస్‌సీ జాతీయ షూటింగ్ పోటీల్లో ఈషిత్వకు రెండు రజత పతకాలు.




**క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 28:** ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్‌లో జరిగిన ఐపీఎస్‌సీ నేషనల్స్--2026లో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, బేగంపేటకు చెందిన విద్యార్థిని ఈషిత్వ ఎస్.కె. టేలు సత్తాచాటింది. సెప్టెంబర్ 13 నుంచి 16 వరకు జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో రెండు రజత పతకాలు సాధించింది.వ్యక్తిగత విభాగంలో ఒక రజత పతకంతోపాటు టీమ్ ఈవెంట్‌లో మరో రజత పతకాన్ని కైవసం చేసుకుంది. 14 ఏళ్ల ఈషిత్వ జాతీయ స్థాయి రైఫిల్ షూటర్‌గా రాణిస్తుండగా.. టీమ్ ఇండియా సెలెక్షన్ ట్రయల్స్‌కు కూడా అర్హత సాధించింది. రాష్ట్ర, జోనల్, జాతీయ స్థాయి పోటీల్లో ఇప్పటికే పలు విజయాలు సాధించింది. తాజాగా ఐపీఎస్‌సీ నేషనల్స్‌లో రెండు రజత పతకాలు సాధించడం ద్వారా తన ప్రతిభను మరోసారి చాటుకుంది. భవిష్యత్‌లో అంతర్జాతీయ స్థాయిలో భారత్‌కు ప్రాతినిధ్యం వహించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు..

# గౌర్రెల మార్కెట్ యార్డ్‌ను వెంటనే ప్రారంభించాలి

## ‘ప్రజావాణి’లో జిల్లా అధికారులకు జీఎంపీఎస్ వినతి

## రూ. 50 లక్షలతో నిర్మించినా ఉపయోగంలోకి రాని వైనం



క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 28::చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో కోట్ల విలువైన ఆస్తులు వృథాగా మారుతున్నాయని, రూర్బన్ మిషన్ ద్వారా నిర్మించిన గొర్రెల మార్కెట్ యార్డ్‌ను వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం మండల కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ‘ప్రజావాణి’ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి నాగిరెడ్డికి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు.?ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్ల పోరాటాల ఫలితంగా 2024లో రూర్బన్ మిషన్ కింద రూ. 50 లక్షల వ్యయంతో ఈ గొర్రెల మార్కెట్ యార్డ్‌ను నిర్మించినట్లు తెలిపారు. నిర్మాణం పూర్తయినా అధికారులు దీనిని వినియోగంలోకి తీసుకురాకపోవడంతో ప్రస్తుతం నిరుపయోగంగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా జీవాల తాగునీటి కోసం వేసిన బోరు మోటార్‌ను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారని, అలాగే తాగునీటి నల్లాలను పూర్తిగా ధ్వంసం చేశారని ఆరోపించారు.?వెంటనే స్పందించి మార్కెట్ యార్డ్‌లో మౌలిక వసతులు పునరుద్ధరించి, పెంపకందారులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార యూనియన్ జిల్లా డైరెక్టర్ బండారు నరసింహ, జిల్లా కార్యదర్శి దయ్యాల నరసింహ, నాయకులు అవిశెట్టి పాండు, పాక జహంగీర్, చౌటుప్పల్ మండల కార్యదర్శి కొండే శ్రీశైలం, మున్సిపల్ కన్వీనర్ గుణమోని ఐలయ్య, మండల ఉపాధ్యక్షులు గజ్జి పాండు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు స్ఫూర్తి భగత్‌సింగ్ ఆశయాలు

## బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు వీరమల్ల కార్తీక్ గౌడ్

క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 28: దేశ స్వాతంత్ర్యం కోసం చిన్నవయసులోనే ప్రాణాలర్పించిన విప్లవ వీరుడు భగత్‌సింగ్ జీవితం నేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు వీరమల్ల కార్తీక్ గౌడ్ పేర్కొన్నారు. భగత్‌సింగ్ జయంతిని పురస్కరించుకుని సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.?ఈ సందర్భంగా కార్తీక్ గౌడ్ మాట్లాడుతూ.. దేశం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన భగత్‌సింగ్ ధైర్యం, త్యాగం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. ఆయన కేవలం స్వాతంత్ర్య సమరయోధుడే కాకుండా, యువతలో దేశభక్తి, సామాజిక చైతన్యం, ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. నేటి యువత ఆయన పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజంలో ఉన్న సమస్యల పరిష్కారానికి, ప్రజా సంక్షేమానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మహనీయుల ఆశయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన



సంఘం నారాయణపూర్ మండల అధ్యక్షుడు కొప్పు రామకృష్ణ, నాయకులు బైకని నరేందర్, సుర్వి వెంకటేశ్, విజయ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి బాలిక చదువుకోవాలి.. ఎదగాలి.. సురక్షితంగా ఉండాలి

## బిహెచ్ఆర్‌జీఎంఎస్ చైర్మన్ కాకర్ల సరస్వతి



క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 28: బాలికలు తమ హక్కులను తెలుసుకుని విద్యలో రాణిస్తూ ఆత్మవిశ్వాసంతో ఉన్నత లక్ష్యాల వైపు ముందుకు సాగాలని హ్యూమన్ రైట్స్ గ్లోబల్ మిషన్ సొసైటీ వ్యవస్థాపకురాలు,చైర్మన్ కాకర్ల సరస్వతి అన్నారు. యాడికి మండలం వేములపాడు గ్రామ సమీపంలోని కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాన్ని సంస్థ ఆధ్వర్యంలో సందర్శించి విద్యార్థినులతో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికల విద్య, హక్కులు, భద్రత, మంచి స్పర్శ--చెడు స్పర్శ, సైబర్ భద్రత,ఆరోగ్యం,పరిశు భ్రత, సమానత్వం, చట్టపరమైన అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతి బాలిక తప్పనిసరిగా చదువుకోవాలని, చదువును మధ్యలో ఆపకుండా లక్ష్యాలను సాధించే వరకు కష్టపడాలని కాకర్ల సరస్వతి సూచించారు. తమ హక్కులకు ఎవరైనా భంగం కలిగించేలా ప్రవర్తిస్తే భయపడకుండా తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు లేదా నమ్మకమైన వ్యక్తులకు వెంటనే తెలియజేయాలని చెప్పారు. బాలికలు తమ శరీరంపై తమకే హక్కు ఉంటుందనే విషయాన్ని తెలుసుకోవడంతో పాటు, మంచి స్పర్శ--చెడు స్పర్శ మధ్య తేడాను గుర్తించాలని సూచించారు. అలాగే గుర్తు తెలియని వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు, ఫొటోలు, పాస్‌వర్డ్‌లు పంచుకోకుండా సైబర్ ప్రపంచంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం, మాసిక ధర్మ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రతి బాలికలో ‘నేను చేయగలను, నేను సాధించగలను’ అనే ఆత్మవిశ్వాసం పెంపొందాలని, జీవితంలో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కొని తమ భవిష్యత్తును తామే నిర్మించుకునే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. బాలికల భద్రత, అభివృద్ధి కోసం కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం, సమాజంలోని ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్‌జీఎంఎస్ రాష్ట్ర ఉ పాధ్యక్షులు భాస్కర్ నాయుడు, సందీప్, అడ్వకేట్ ఫరీదా, కర్ణ కుమార్, నాగబాబు, కేశవరావు, నబి రసూల్, నాగార్జున, కేశవ రెడ్డి, తులసి, పద్మజా, చిప్పర లక్ష్మి, లక్ష్మీదేవి తదితరులతో పాటు కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# 136 మందికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 28: నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 136 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యుడు గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సోమవారం పంపిణీ చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శాసనసభ్యుడి క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల నియోజకవర్గ వ్యాప్తంగా ప్రమాదాలు, అనారోగ్య కారణాలతో ఆస్పత్రుల్లో చికిత్స పొందిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సాయాన్ని చెక్కుల రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడిన జగదీష్‌రెడ్డి, వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు ప్రభుత్వం అందిస్తున్న సహాయం ఉ పయోగపడుతుందని తెలిపారు.

# తహసీల్దార్‌కు దివ్యాంగుల హక్కుల చట్టం పుస్తకం.



క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 28: దివ్యాంగుల హక్కుల పరిరక్షణకు అధికారులు సహకరించాలని విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం తెలంగాణ రాష్ట్ర కమిటీ కోరింది. ఈ మేరకు ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎం.అశోక్ ఆధ్వర్యంలో ప్రతినిధులు రామన్నపేట తహసీల్దార్‌ను కలిసి దివ్యాంగుల సమస్యలను వివరించారు. అనంతరం దివ్యాంగుల హక్కుల చట్టం--2016 పుస్తకాన్ని అందజేశారు.దివ్యాంగులకు విద్య, ఉపాధి, రిజర్వేషన్లు, సామాజిక భద్రత, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వివక్షకు వ్యతిరేకంగా రక్షణ తదితర హక్కులు ఉన్నాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని దివ్యాంగులకు చట్టంపై అవగాహన కల్పించేందుకు మండల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, సంఘాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మారవేణి చంద్రశేఖర్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గొరికే రేణుక, సహాయ కార్యదర్శి గుండ్లపల్లి నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# 60 యూనిట్ల రక్తం సేకరణ

## కుసుమంచి పీహెచ్‌సీలో విజయవంతంగా స్వచ్ఛంద రక్తదాన శిబిరం



క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 28: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి రక్తనిధి కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం కుసుమంచి పీహెచ్‌సీలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 60 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. సేకరించిన రక్తం అవసరమైన రోగుల ప్రాణాలను కాపాడేందుకు ఉపయోగపడుతుందని వైద్యులు తెలిపారు. రక్తదాతలకు కృతజ్ఞతగా సన్మానించి, రక్తదాన ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, కుసుమంచి వైద్యాధికారి, కేజీబీవీ ప్రిన్సిపాల్, వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. ఖమ్మం జీజీహెచ్ రక్తనిధి కేంద్రం సీఏఎస్, ఆర్ఎంవో డాక్టర్ శ్రీకాంత్, బ్లడ్‌బ్యాంక్ సిబ్బంది సహకారం అందించారు. కుసుమంచి పీహెచ్‌సీ సిబ్బంది సమన్వయంతో శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. రక్తదానంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు అవసరమైన రోగులకు రక్తం అందించేందుకు భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని పీహెచ్‌సీ వైద్యాధికారి తెలిపారు.

# మునుగోడు’ కోసమే సీఎంను కలిశా

క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 28: మునుగోడు నియోజకవర్గ సమస్యల పరిష్కారం కోసమే తాను సీఎం రేవంత్‌రెడ్డిని కలిశానని, అంతేతప్ప మంత్రి పదవి కోసం కాదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి స్పష్టంచేశారు. యాదాద్రి జిల్లా సంస్థాన్‌నారాయణపురంలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆదివారం ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. మునుగోడు ప్రాంతం కొన్నేళ్లుగా సాగునీటికి నోచుకోక ఎడారిగా మారిందని, గత ప్రభుత్వం శివన్నగూడెం రిజర్వాయర్ నిర్మిస్తామని చెప్పి శంకుస్థాపన చేసి వదిలేసిందని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఈ ప్రాంతానికి డిండి ప్రాజెక్టు ద్వారా నీరు వచ్చేలా చేయాలని సీఎం రేవంత్‌రెడ్డికి ఎన్నోసార్లు విజ్ఞప్తి చేశానన్నారు. అందులో భాగంగానే ఇటీవల నకిరేకల్‌లో జరిగిన సీఎం బహిరంగ సభకు వెళ్లానని చెప్పారు. అభివృద్ధి కోసం సీఎంను కలిసినా.. మంత్రి పదవి కోసమేనని కొందరు బద్నాం చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.



Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:21-119 west ibrahimpatnam,krishna andhrapradesh 521456Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2844. Ph:9849707349 . email:kvp6858@gmail.com.